RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి : 13 | సంచిక : 247 | గురువారం, జనవరి 22 2026, | పేజీలు - 8 | వెల : 3/-




# తెలంగాణకు 1,000 కోట్ల పెట్టుబడులు

## దావోస్‌లో సర్కార్ కీలక ఒప్పందం



**దావోస్, జనవరి 21:** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 2026 సదస్సు సందర్భంగా అమెరికాకు చెందిన సర్గడ్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డితో ఆ సంస్థ సీఈఓ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది. రాబోయే 3 నుంచి 5 సంవత్సరాల్లో రూ. 1,000 కోట్ల పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఎమర్ఓ కేంద్రాన్ని వరంగల్ లేదా ఆదిలాబాద్?లో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. దీంతో రాష్ట్రం.. విమానయాన, ఏరోస్పేస్ రంగాల్లో మరింత బలోపేతమయ్యే అవకాశం ఉంది. బ్లైజ్ కంపెనీతో ఎంవోయూ. అలాగే.. కాలిఫోర్నియా కేంద్రంగా ఉన్న బ్లైజ్‌కంపెనీతో మరో ఎంవోయూ కుదిరింది. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై సీఎం రేవంత్ రెడ్డితో బ్లైజ్ సీఈఓ దినాకర్ మునగాలా సమావేశమయ్యారు. హెల్త్‌కేర్, మాన్యుఫ్యాక్చరింగ్, ఎనర్జీ రంగాల్లో పైలట్ ప్రాజెక్టులపై చర్చలు జరిగాయి. తక్కువ విద్యుత్ వినియోగంతో హార్డ్‌వేర్, ఫుల్-స్టాక్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో బ్లైజ్ సంస్థ అగ్రగామి. ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్‌లో రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ సెంటర్ విస్తరణకు బ్లైజ్ నిర్ణయం తీసుకుంది. ఈ ఒప్పందంతో తెలంగాణలో ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్,రంగాలకు ఊపిరి లభించనుంది. తెలంగాణను డేటా సెంటర్ హబ్‌గా మార్చడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం కానుందని మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. కాగా.. సీఎం రేవంత్.. జనవరి 20 నుంచి 23 వరకు దావోస్‌లోని డబ్ల్యూఈఎఫ్ 2026 సదస్సులో పాల్గొననున్నారు. జనవరి 19న మేడారంలో సమ్మక్క-సారలమ్మ దేవాలయాన్ని సందర్శించి పూజలు చేసిన అనంతరం, హైదరాబాద్ నుంచి స్విట్జర్లాండ్?కు బయలుదేరారు సీఎం. జ్యూరిచ్ ఎయిర్?పోర్ట్?లో ఆయనకు తెలంగాణ డయాస్పోరా సభ్యులు ఘన స్వాగతం పలికారు. పర్యటనలో సీఎంతో పాటు ఐటీ, పరిశ్రమల మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు జయేశ్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి తదితరులు ఉన్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను ప్రపంచ నాయకులు, సీఈఓల ముందు ప్రదర్శించడమే ప్రధాన లక్ష్యంగా రేవంత్ దావోస్ పర్యటన కొనసాగుతోంది.

### 26-26 ఉగ్ర కుట్రకు ప్లాన్ నిఘా వర్గాలు

# అప్రమత్తం



**న్యూఢిల్లీ:** గణతంత్ర దినోత్సవాన్ని లక్ష్యంగా చేసుకుని భారత్‌లో ఉగ్రదాడులు జరిగే అవకాశాలున్నాయని నిఘా వర్గాల తాజా సమాచారం. ఈ సమాచా రంతో ఢిల్లీలో భద్రతా బలగాలు బుధవారం నాడు అప్రమత్త మయ్యాయి. పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస ఈ ఉగ్రదాడులకు సహకరిం చనున్నట్టు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. జనవరి 26న దేశంలోని పలు ప్రాంతాల్లో జరిపే ఈ దాడులకు '26-26' అనే కోడ్ నేమ్ పెట్టినట్టు తెలిపాయి. దేశంలోని పలు ఆలయాలు, నగరాలతో పాటు అయోధ్యలోని రామాలయం, జమ్మూలోని రఘునాథ్ ఆలయం ఉగ్రవాదుల టార్గెట్‌లో ఉన్నట్టు భద్రతా బలగాలు తెలిపాయి. పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ (జీవవీ), పంజాబ్? బేస్డ్ గ్యాంగ్?స్టర్లతో ఐఎస ఈ ఉగ్రదాడులకు ప్లాన్ చేస్తున్నట్టు పేర్కొన్నాయి. గత నవంబర్‌లో ఎర్రకోట వెలుపల జరిగిన కారుబాంబు పేలుడు ఘటన వెనుక జైషే మహ్మద్ ఉంది. కాగా, నిఘా వర్గాల సమాచారంతో అప్రమత్తమైన అధికారులు జమ్మూకశ్మీర్, ఢిల్లీ, పంజాబ్ వంటి కీలక ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేశారు. అనుమానితుల పోస్టర్లను ఢిల్లీలో పలు చోట్ల ఏర్పాటు చేశారు. ప్రధానంగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాల్లో వీటిని ఉంచారు. గత ఏడాది ఏప్రిల్‌లో లష్కరే తొయిబా ఉగ్రసంస్థ పహల్గాంలో జరిపిన ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. గత వారం లష్కరే సంస్థ జమ్మూకశ్మీర్?లో ఉగ్రవాదానికి కట్టుబడి ఉన్నామని బహిరంగంగా ప్రకటించింది. హిందువులకు వ్యతిరేకంగా లష్కరే కమాండర్ విద్వేషపూరిత ప్రసంగం చేశాడు. హిందువుల కుత్తుకలు కోసినప్పుడే 'ఫ్రీడం' సాధ్యమని పీఓకేలో జరిగిన ఒక కార్యక్రమంలో అబూ మూసా కశ్మీరీ చేసిన ప్రసంగం వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. పహల్గాం ఉగ్రదాడికి ముందు కూడా కశ్మీరీ ఇలాంటి వ్యాఖ్యలే చేశాడు. దీంతో భారత్?పై దాడులకు మరింత భారీ కుట్ర చేసే అవకాశాలు ఉండవచ్చని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి.

# మున్సిపల్ ఎన్నికల ముందు

## ప్రభుత్వం కీలక నిర్ణయం

- ఏకంగా 47 మంది మున్సిపల్ కమిషనర్ల బదిలీ
- ఆదేశాలు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం



**హైదరాబాద్ :** తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు వేవంతం చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 47 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను.. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలన్న ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగానే ఈ నిర్ణయం ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మున్సిపల్ కమిషనర్ల బదిలీలకు సంబంధించిందిన జీవోను (నెం. 87).. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి టీకే శ్రీదేవి విడుదల చేశారు. ఒకే చోట సుదీర్ఘ కాలంగా విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, తమ సొంత జిల్లాలో పనిచేస్తున్న వారు బదిలీ అయిన జాబితాలో ఉన్నారు. పరిపాలన కారణాలతో పాటు ప్రమోషన్ల వల్ల కూడా బదిలీ అయిన వారు ఈ లిస్ట్‌లో ఉన్నారు. కాగా, సీవీఎన్ రాజు ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ నుంచి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ సెక్రటరీగా ట్రాన్స్‌ఫర్ అయ్యారు. మరోవైపు, ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్?గా జి. రాజు క్యాతనపల్లిని ప్రభుత్వం నియమించింది. ముసాబ్ అహ్మద్‌ను నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ బదిలీ చేసింది. బి శ్రీనివాస్ ఆలేరు నుంచి హుజూర్?నగర్ మున్సిపల్ కమిషనర్? బదిలీ అయ్యారు. డి జైత్రమ్ ప్రమోషన్ పొంది జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్? బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రమోషన్ పొందిన బి శరత్ చంద్ర నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్?గా వెళ్లనున్నారు. తాజాగా ట్రాన్స్‌ఫర్ అయిన అధికారులు వెంటనే తమను నియమించిన ప్రాంతాల్లో కొత్త బాధ్యతలు తీసుకోవాలని ఆదేశాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యంలో.. విధుల్లో చేరడంలో నిర్లక్ష్యం వహిస్తే నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని చెప్పింది.

### పొరుగు కాలేజీల్లో

## ఇంటర్ ప్రాక్టికల్స్

**హైదరాబాద్:** రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం గురుకుల విద్యార్థులకు శాపంగా మారింది. ప్రాక్టికల్? పరీక్షలకు పొరుగు కాలేజీల బాట పట్టాల్సిన దుస్థితి నెలకొన్నది. రాష్ట్రంలోని 80% ప్రభుత్వ గురుకులాల్లో ప్రాక్టికల్? పరీక్షల సెంటర్లను ఇంటర్? బోర్డు ఈ ఏడాది తొలగించడమే అందుకు కారణం. బోర్డు నిర్ణయంతో ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడనుండటంతోపాటు విద్యారు తప్పవని గురుకుల ఉద్యోగ వర్గాలు తెలుపుత న్నాయి. సీసీ కెమెరాలు లేవనే సాకుతో బోర్డు తీసుకున్న ఈ నిర్ణయం దారుణమని విమర్శిస్తున్నాయి. రవాణా ఖర్చులతో సీసీ కెమెరాలనే ఏర్పాటు చేయవ చ్చని సూచిస్తు న్నారు. తక్షణం సర్కార్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గురుకుల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్? చేస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్? అన్ని కలిపి 1,023 గురుకులాలు ఉన్నాయి. దాదాపు 900లకు పైగా గురుకులాల్లో ఇంటర్ వరకు విద్య అందిస్తున్నారు. ఈ ఏడాది కేవలం 20% గురుకులాలకే ప్రాక్టికల్ సెంటర్ నిర్వహ ఇంటర్‌బోర్డు అనుమతించింది. 80% గురుకులాలకు సెంటర్లు తొలగించింది.

### అన్నదాతలారా దయచేసి

## ధైర్యం కోల్పోకండి



**హైదరాబాద్ :** తెలంగాణలో ఒకే రోజు ముగ్గురు అన్నదాతలు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత ఆందోళనకరమని బీఆరస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సమైక్యరాష్ట్ర ంనాటి సంక్షోభ పరిస్థితులు తెలంగాణ వ్యాప్తంగా నెలకొని ఉన్నాయనడానికి వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఈ ఘటనలే నిదర్శనమని అన్నారు. ఆదిలాబాద్, మెదక్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ముగ్గురు రైతుల నిండు ప్రాణాలను పొట్టన పెట్టుకున్న పాపం ముమ్మాటికీ ఈ చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అని మండిపడ్డారు. భూపాలపల్లిలో కోడెల సదానందం, మెదక్ లో దేవ్ సోత్ సర్వేశ్, ఆదిలాబాద్ లో జాదవ్ అంకుష్ కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ ముగ్గురు రైతుల ఆత్మహత్యలకు అప్పులే ప్రధాన కారణం కావడం, రేవంత్ సర్కారు మోసాలను, అబద్ధపు హామీల పేరిట చేసిన తీరని ద్రోహాన్ని అడుగడుగునా ఎత్తిచూపుతోందని అన్నారు. రుణమాఫీ పేరిట చేసిన నయవంచనకు తోడు, పెట్టుబడి సాయానికి పాతరేయడం, చివరికి యూరియాను కూడా ఎగ్గొట్టి దిగుబడిని దెబ్బతీయడంతో కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అన్నదాత పరిస్థితి అనాథలా మారిందని అన్నారు. కేవలం రెండేళ్ల కాలంలోనే దాదాపు 900 మంది రైతులు గుండెపగిలి బలవన్మరణాలకు పాల్పడినా ఈ సన్నాసి సర్కారుకు ఇప్పటికీ సోయి రాలేదని కేటీఆర్ మండిపడ్డారు. పదేళ్లు ధైర్యంగా బతికిన రైతు కుటుంబాల్లో ఇవాళ మోగుతున్న ఈ మరణమృదంగానికి రేవంత్ సర్కారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అన్నదాతలారా.. దయచేసి ధైర్యం కోల్పోకండి. మరో మూడేళ్లు ఓపిక పట్టండని సూచించారు. ఈ వ్యవసాయ వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని, రైతు ద్రోహి రేవంత్ ను గద్దెదించుదామని.. మన తెలంగాణలో వ్యవసాయరంగానికి మళ్లీ మంచిరోజులు తెచ్చుకుందామని అన్నారు.

## ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడి చేయడమే ప్రజాపాలనా



**హైదరాబాద్ :** అలంపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే విజయుడిపై కాంగ్రెస్ సీనియర్ నేత, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి దాడిని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. విజయుడిపై కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి దుర్భాషలాడుతూ చేయి చేసుకోవడం దారుణం, అప్రజాస్వామికమని విమర్శించారు. ప్రజల చేత ఎన్నిక కాబడిన ప్రతినిధిపై దాడి అంటే ప్రజల తీర్పుపైనే దాడి అని స్పష్టం చేశారు. విజయుడిపై ఎంపీ మల్లు రవి దాడిని బీఆరస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. మల్లు రవి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేను బెదిరించడం, దాడి చేయడమేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన మల్లు రవిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసలేం జరిగిందంటే. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం పైపాడ్ గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణానికి ఎంపీ మల్లు రవి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌తో పాటు బీఆర్ఎస్ అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు హాజరయ్యారు. భూమిపూజ కార్యక్రమంలో మొదట ఎంపీ కొబ్బరికాయలు కొట్టగా తర్వాత ఎమ్మెల్యే పనులు ప్రారంభించే ప్రయత్నం చేశారు. అదే సమయంలో అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొబ్బరికాయ కొట్టేందుకు ముందుకురావడంతో ప్రొటోకాల్ లేని వ్యక్తులతో ఎలా కొట్టిస్తారని ఎంపీని, ఎమ్మెల్యే ప్రశ్నించారు. దీంతో రెచ్చిపోయిన మల్లు రవి 'ఎవడ్రా నువ్వు' అంటూ ఆగ్రహంతో ఊగిపోయారు. ఎమ్మెల్యే విజయుడును తోసేయడంతో పాటు అక్కడున్న వారితోనూ ఓ వీధి రౌడీలా ప్రవర్తించారు. దీంతో పోలీసులు ఎంపీని అదుపు చేశారు. సీనియర్ ఎంపీ రవి ఎమ్మెల్యేతో అమర్యాదగా మాట్లాడటాన్ని నియోజకవర్గ ప్రజలు తప్పుపడుతున్నారు. ఎంపీగా గెలిచినప్పటి నుంచి నడిగడ్డలో గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తూ అలజడి రేపుతున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తున్నారు. ఒకరు చేయి చేసుకోవడం సోషల్? మీడియాలో వైరల్ అయ్యింది

## సింగరేణిపై బీఆర్ఎస్

# దుష్ప్రచారం



**హైదరాబాద్:** సింగరేణి గనుల కేటాయింపుల విషయంలో గత ప్రభుత్వ నేతలు చేస్తున్న ఆరోపణలను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు. నిరాధారమైన విమర్శలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ నేతలు సింగరేణిపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని మండిప డ్డారు. గత ప్రభుత్వ హయాంలో 21 గనులను కేటాయిస్తే, అందులో ఒక గనిని మైనస్?లో ఇచ్చారని, కానీ తమ ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క గనిని కూడా మైనస్?లో ఇవ్వలేదని ఆయన వివరించారు. సింగరేణి అంశంపై తాము ఎప్పుడైనా బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించారు. గత పదేళ్లలో జరిగిన టెండర్ల కేటాయింపులపై విచారణకు సిద్ధమా అని బీఆర్?ఎస్ నేతలకు సవాలు విసిరారు. ముఖ్యంగా గత ప్రభుత్వం 30 శాతం అధిక ధరలకు టెండర్లను అప్పగించిందని, ఆ సమయంలో కాంట్రాక్టులు తీసుకున్న వారు ఇప్పుడు చెడ్డవాళ్లయ్యారా అని మంత్రి ప్రశ్నించారు. మాజీ మంత్రి హరీష్ రావు నిజంగా పారదర్శకత కోరుకుంటే విచారణ చేయాలని కోరుతూ లేఖ రాయాలని సూచించారు. అసెంబ్లీలో హిల్ట్ పాలసీపై చర్చకు అవకాశం ఇస్తే బీఆర్?ఎస్ నేతలు పారిపోయారని, వారికి చర్చించే దమ్ము లేదని మంత్రి విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్, అవినీతిపై కల్వకుంట్ల కవిత అడిగిన ప్రశ్నలకు ఆ పార్టీ నేతలు సమాధానం చెప్పలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కేంద్ర ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నిస్తూ, బీజేపీ, బీఆర్?ఎస్ పార్టీలు లోపాయికారీ ఒప్పందంతో ఉన్నాయనే అనుమానం కలుగుతోందని అన్నారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇక బీసీ రిజర్వేషన్ బిల్లు గురించి మాట్లాడుతూ, ఈ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద పెండింగ్?లో ఉందని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుకుంటే ఒక్క గంటలో దీన్ని అమలు చేయడం సాధ్యమవుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

### భారత్, ఇజ్రాయెల్ ఆర్థిక సహకారానికి

## దావోస్ వేదిక



**అమరావతి/ దావోస్, జనవరి 21:** భారత్ - ఇజ్రాయెల్ ఆర్థిక సహకారానికి దావోస్ వేదికని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏపీలో క్లీన్ - టెక్ పెట్టుబడులకు నూతన అవకాశాలున్నాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. బుధవారం దావోస్‌లో ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి నిర్ బార్కాట్‌తో సీఎం సమావేశమయ్యారు. ఈ భేటీలో పలు కీలక చర్చించామని చంద్రబాబు తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. రక్షణ, ఏరోస్పేస్, యూఏవీ రంగాల్లో భారత్ - ఇజ్రాయెల్ భాగస్వామ్యంపై చర్చించినట్లు తెలిపారు. అలాగే సెమీ కండక్టర్, క్వాంటమ్ టెక్నాలజీలో సహకార అవకాశాలతో పాటు నీటి శుద్ధి, భూగర్భ జలాల నాణ్యతపై ఇజ్రాయెల్ నైపుణ్యం, వినియోగంపైనా చర్చించినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అదే విధంగా.. మెడికల్, విద్య, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో సంయుక్త కార్యక్రమాల రూపకల్పనపై చర్చించామని వివరించారు సీఎం చంద్రబాబు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్?లో ఇజ్రాయెల్ ఇండస్ట్రియల్ పార్క్ ప్రతిపాదన సహా ఏపీని మెడ్ - టెక్, ఏరో - డిఫెన్స్ హబ్‌గా అభివృద్ధి చేసే లక్ష్యం దిశగా అడుగులు పడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే స్విట్జర్లాండ్?లో భారత రాయబారి మృదుల్ కుమార్? సైతం సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికారు. ఆ తర్వాత ఆయనతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు వరుస భేటీలతో బిజీ బిజీగా ఉంటున్నారు. మంగళవారం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ) ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ భేటీలో ఆయనతో పలు కీలక అంశాలను చర్చించినట్లు సీఎం చంద్రబాబు తన ఎక్స్ ఖాతా వేదికగా వివరించిన విషయం విదితమే.

# ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా నిలబెట్టుకోవాలి

## మండల ప్రత్యేకాధికారి, జిల్లా పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు వసంతకుమారి







**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జనవరి 21**
సంగారెడ్డి జిల్లా. మండల కేంద్రమైన చౌటకూర్ రైతు వేధికలో నూతనంగా గెలుపొందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించారని ఆ నమ్మకం, విశ్వాసం ఎంతో గొప్పదన్నారు. ప్రజల ఆకాంక్షలు, ఆశయాలకనుగుణంగా గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం పనిచేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఆధారపడి ఉన్నదన్నారు. అభివృద్ధిలో మండలం జిల్లాలో అగ్రగామిగా తీర్చదిద్దాల్సిన భాధ్యత మీ పైనే ఉన్నదన్నారు. అధికారులు, ప్రజా పరతినిధులు జట్టుగా పని చేసి మండలానికి మంచి పేరు తీసుకురావాలాన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీల పరిధిలో రాబోయే వేసవికాలం దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సమస్యల వచ్చే నెల ఫిబ్రవరి 1వ తేదీ నుండి 20 వరకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆర్ డబ్ల్యూఎస్ ఏఈఈలకు సూచించారు. ముందుగా నూతనంగా గెలుపొంది పదవీ భాధ్యతలు స్వకరించిన సర్పంచులు ఒక్కోక్కరుగా పరిచయం చేసుకున్నారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం తరపున సర్పంచులను ఎంపీడీవో కె.శంకర్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ నామాల కిష్టయ్య, పీఆర్ ఏఈఈ కోటేశ్వరరావు, ఏవో ప్రవీణ, ఆడబ్ల్యూఎస్ ఏఈఈ నాగసాయి, ఎంపీవో సువర్ణ, మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ నిజాముద్దీన్, ఈజీఎస్ ఏపీఓ రామ్మోహన్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ విశాల్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఐజీ కాలనీ--రాంపల్లి మార్గంలో కొత్త బస్సు సర్వీసుకు మంత్రి హామీ -- బొంతులి

--- ఫలించినా బొంతు శ్రీదేవి ప్రయత్నం..



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కాప్ర మండలం చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐజీ కాలనీ వయ రాంపల్లి మీదుగా సికింద్రాబాద్ వరకు కొత్త బస్సు సర్వీసు ప్రారంభించాల్సిందిగా కోరుతూ రవాణా శాఖ మంత్రి పోనం ప్రభాకర్ ని కలిసి జీహెచ?ంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల రవాణా అవసరాలను పరిగణనలోకి తీసుకొని త్వరలోనే కొత్త బస్సు సర్వీసును ఏర్పాటు చేసి నడిపిస్తామని హామీ ఇచ్చారు.

# అవగాహనతోనే రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**







**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు**
..రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అరైవ్ అలైవ్ అనే కార్యక్రమాన్ని మెదక్ పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవో వెంకటస్వామి, ఇ ఇ వేణు, డీఎస్పీ ప్రసన్న కుమారులు హాజరయ్యారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ .. ట్రాఫిక్ నియమాల అవగాహన ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపరదన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు.దేశం అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలో 4వ స్థానంలో ఉన్నప్పటికీ, రోడ్డు ప్రమాదాల్లో మొదటి స్థానంలో ఉండటం ఆందోళనకారం అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్స వాలు ఎన్నో సంవత్సరాలుగా వారోత్సవాలు నిర్వహిస్తు న్నప్పటికీ ప్రమాదాలు తగ్గడం లేదని పేర్కొన్నారు. అందుకే నెల రోజుల పాటు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మీ ద్వారా తల్లిదండ్రులకు కూడా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులను సూచించారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ. .నడిచేటప్పుడు, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.మోటారు సైకిళ్ల ద్వారానే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, చిన్న చిన్న లోపాలను సరిదిద్దుకొని మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు. సక్రమంగా వెళ్లకపోవడం, అశ్రద్ధ, సెల్?ఫోన్ మాట్లాడుతూ నడవడం లేదా వాహనం నడపడం, జిగ్?జాగ్?గా వెళ్లడం, అతివేగం వంటి కారణాల వల్ల వాహనం నడిపే సమయంలో ధ్యాస లేక ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు.ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చునే వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులచే రోడ్డు భద్రతా నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు, మీడియా ప్రతినిధులు,విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పుట్టినందుకు ఆర్థిక అందజేసిన సర్పంచ్ సంధ్యారాణి మల్లికార్జున్ గౌడ్

**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జనవరి 21**
సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం శివంపేట గ్రామంలో బుధవారం సర్పంచ్ కొత్తగడి సంధ్యారాణి,మల్లికార్జున్ గౌడ్ నిరుపేద మహిళకు ఆర్థిక సహాయం అందజేశారు. గత నెలలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఆడబిడ్డ పుడితే ఆర్థిక సాయం అందజేస్తానని ఇచ్చిన హామీ మేరకు రూ.11,111 ఆర్థిక సాయం అందజేశారు.ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో ఆడపిల్లకు జన్మనిస్తే 11,111 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నామని తెలిపారు. తొలిసారిగా మహిళకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నత్తి సందీప్ కుమార్, వార్డ్ మెంబర్లు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధికై కృషి చేస్తా

**- సర్పంచ్ జైపాల్ నాయక్**





**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జనవరి 21**
గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ జైపాల్ నాయక్ అన్నారు బుధవారం నాడు బొమ్మారెడ్డిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామ సభ లో పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకొని గ్రామంలో చేపట్టవలసిన పనులను తీర్మానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడు గ్రామ అభివృద్ధి తరం కృషి చేస్తానని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని అన్నారు అనంతరం గిరిజన సంక్షేమ సంఘం గిరిజన విద్యార్థి సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రజనీ గోపాల్ పంచాయతీ కార్యదర్శి నరేష్, వార్డు సభ్యులు నీలా బాయి రాజు, అశ్విత కిట్టు, మేనకా గణేష్, స్రవంతి గణపతి శారద బాబూలాల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు, చౌటకూర్ మండలం విద్యుత్ ఏఈ సాయి రాఘవాన్, గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల వసతి గృహ అధికారి భవాని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సందీప్,నాగరాజు, గ్రామ పాలన అధికారి సత్యనారాయణ,అంగన్వాడీ టీచర్ గీత, ఏఎనం కమల, ఆశావర్కర్ శాంతి, రవీందర్ నాయక్, సంతోష్,రాజు, ఖోల మారుతీ, ప్రభు, సురేష్ లు పాల్గొన్నారు

# అంత్యక్రియలకు త్రిష దామోదర్ ఆర్థిక సహాయం



**పుల్కల్//వాస్తవ తెలంగాణ న్యూస్ జనవరి 21** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల్ రాయిపాహడ్ గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకురాలు త్రిష దామోదర్ బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. యువజన కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు నవీన్ తండ్రి మంగళవారం అనారోగ్యం మృతి చెందారు. ఈ విషయాన్ని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్కుమార్ ద్వారా తెలుసుకుని తక్షణ సహాయంగా అంత్యక్రియలకు రూ.20 వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు రవీందర్ రావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మాణిక్యం, ఎన?స్ యూఐ మండల అధ్యక్షులు ఇమ్రాన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు, జహీద్, పెద్దారెడ్డిపేట గ్రామ యూత్ అధ్యక్షుడు ప్రభు, రాయిపాడు గ్రామ అధ్యక్షుడు హైమద్, మాజీ సర్పంచ్ నర్సింలు, శీను, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా పోచారం అభయారణ్యంలో ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ శాస్త్రీయంగా జంతుగణన

**- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**
మెదక్ జిల్లాలో నాలుగు ఏళ్లకు ఒకసారి జరిగే ఆల్ ఇండియా టైగర్ ఎస్టి మేషన్ (ఏఐటీఈ) మెదక్ జిల్లా వ్యాప్తంగా అటవీ ప్రాంతాల్లో ముమ్మరంగా కొనసాగుతుంది.ఈ సందర్భంగా మెదక్ అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా అటవీశాఖ అధికారి జోజీ తో కలిసి ఉదయం పోచారం అభయారణ్యం కింద ఉన్న బూరుగుపల్లి అటవీ ప్రాంతంలో శాస్త్రీయ పద్ధతిలో జరుగుతున్న జంతుగణనను పరిశీలించారు.3 రోజులపాటు మాంసాహార జంతువుల గణన తదనంతరం మరో 3 రోజుల పాటు శాకాహార జంతువుల గణన ఉంటుందని అదనపు కలెక్టర్ మేంచు నగేష్ తెలిపారు.జిల్లా అటవీశాఖ అధికారి జోజీ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 6 రేంజ్ లు,98 బీట్ లలో మాంసాహార జంతు గణన కొనసాగుతుందన్నారు. చిరుత పులులు ఎలుగుబంటి, నిల్ గాయి,కొండ గొర్రె తదితర జంతువుల పాదముద్రలను విసర్జితలు,జంతువుల వెంట్రుకలు,గోళ్ళు, తదితరాలను ఏం స్ట్రిప్ట్ యాప్ లో నమోదు చేస్తున్నారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ. రామచంద్రరాజు,మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు,ఆర్.ఐ.లక్ష్మణ్, డి.టి.చరణ్,ఎఫ్ ఆర్ ఓ మనోజ్ కుమార్,డి.ఆర్.ఓ. వేణు,ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన భూమి కబ్జాయత్నము



**మేడ్చల్ వాస్తవ తెలంగాణ.**మేడ్చల్ సర్కిల్లోని ఇంద్ర నగర్ కాలనీ లో గల సామూహిక అంబేద్కర్ భవనం 1973లో అప్పటి పాలకులు దళితుల కోసం 345 గజాల స్థలాన్ని కేటాయించారు. 1997 లో దళితుల సమావేశాల కోసం 80 గజాలలోశాశ్వత భవనాన్ని నిర్వహించారు. ఆ భవనాన్ని అప్పటి రెవెన్యూ శాఖ మంత్రి దేవేందర్ గౌడ్ భావన ప్రారంభోత్సవం చేశారు. అనంతరం మండలంలోని దళితులందరికి పలు సమావేశాలు కార్యక్రమాలకు భవనాన్ని ఉపయోగించుకుంటూ వస్తున్నారు. అంబేద్కర్ భవనానికి 345 గజాలు కేటాయించి అందులో 80 గజాలు భవనాల నిర్మాణాలు చేపట్టగా మిగతా స్థలంలో ఇంద్రనగర్ కాలనీవాసులు పెళ్లిళ్లు, శు భకార్యాలు పలు కార్యక్రమాలకు, ఉపయోగించుకుంటూ వస్తున్నారు. కాగా కొందరు వ్యక్తులు ఆ స్థలం మాదే అంటూ బుధవారం నాడు జెసిబి తో స్థలం కబ్జా చేయడానికి ప్రయత్నించడంతో కాలనివాసులు వారిని అడ్డుకొని వెనక్కి పంపారు. అనంతరం వారు మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం కేటాయించిన భూమిని కొందరు అక్రమార్కులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని జిహెచ?ంసి అధికారులు వెంటనే స్పందించి స్థలాన్ని కాపాడాలని కోరారు. అలాగే కబ్జాకి ప్రయత్నించిన వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలని వాసులు జీడిపల్లి శివ, రామకృష్ణ, యాదగిరి, లక్ష్మణ్, రావల్కోల్ మహేష్, నల్లవల్లి శ్రీను, మైపాల్, నాగరాజు పాల్గొన్నారు..

# సూరారంలో ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు



**వాస్తవ తెలంగాణ న్యూస్ (ఆంజనేయులు )మెదక్ జిల్లా** చిన్న శంకరంపేట మండల పరిధిలోని సూరారం గ్రామంలో బుధవారం రోజు పద్మశాలీలు కుటుంబ సమేతంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయంలో అభిషేకం, పూజలు నిర్వహించి జయంతి వేడుకలు ఘనంగా జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు తలకొక్కుల శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు ప్రభాకర్,సత్య నారాయణ,శ్రీనివాస్, క్రిష్ణ,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా మార్కండేయ స్వామీ పోటోలను పంపిణీ చేశారు.

# కేసీఆర్ నగర్ బీఆరస్ గద్దె శంకుస్థాపన:

**- పార్టీ బలోపేతంపై నాయకుల దీమా**



**పటాన్చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:**తెల్లాపూర్ కార్పొరేషన్ పరిధిలోని కేసీఆర్ నగర్లో బుధవారం బీఆర?స్ గద్దె శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు కోటేష్ నాయక్, ఆంజనేయులు, మల్లేష్గోపి తదితరులు మాట్లాడుతూ, కేసీఆర్ నగర్లో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి ఇంటికీ పార్టీ కార్యక్రమాలను తీసుకెళ్లి, బీఆర?స్ బలాన్ని పెంచేందుకు కృషి చేస్తామన నాయకులు స్పష్టం చేశారు

# మితిమీరుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అనుచరులు



**చండూరు జనవరి 21 :** చండూరు మున్సిపాలిటీలో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల అరాచకాలు, దౌర్జన్యాలు మితిమీరుతున్నాయి. మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటీ, మండలానికి చెందిన కొందరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (ఖశీఎఫ్అతీవ=ుఎ ఞుయిఖ +శీజ్ఞుఖ్శ్రీ =వ=ుఎ) ఫొటో, 'మంత్రి రాజన్న' అని రాసి ఉన్న స్కార్పియో వాహనంలో మున్సిపాలిటీ విధుల్లో చక్కర్లు కొడుతూ రాష్ డ్రైవింగ్?తో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు.ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అనుచరులమని చెప్పుకుంటూ.. కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం సాయంత్రం ఆయన ఫొటో ఉన్న స్కార్పియో వాహనంలో వచ్చి విధ్వంసం సృష్టించారు.అతివేగంగా వాహనాన్ని నడుపుతూ స్థానిక యూనియన్ బ్యాంక్ వెనకాలే ఉన్న స్వర్ణ వైన్స్ గేటును గుద్దుకుంటూ లోపలికి వెళ్లారు. దాంతో.. అక్కడ మద్యం సేవిస్తున్నవారు, బ్యాంకుకు వచ్చిన వారు భయభ్రాంతులకు గురయ్యారు.

మద్యం మత్తులో ఉన్న ఆ యువకులు 'ఇక్కడ మిమ్మల్ని ఎవరు వైన్ షాప్ పెట్టమన్నారు. మేము రాజన్న అనుచరులం. ఇక్కడ మీరు వైన్ షాప్ పెట్టినందుకు మాకు డబ్బులు ఇవ్వాలి' అంటూ వైన్స్?లో పనిచేసే కస్తాల గ్రామానికి చెందిన ఒక వ్యక్తిపై పిడిగుద్దులు కురిపించారు. అంతేకాదు 'ఇది మా రాజన్న అడ్డ. మేము అడిగినప్పుడల్లా మాకు మద్యం ఇవ్వాలి' అని మద్యం దుకాణాల్లో పనిచేసే వ్యక్తులపై దాడి చేస్తున్నట్లు సమాచారం. గత రెండు మూడు రోజుల నుంచి రాజన్న అనుచరుల పేరుతో వీరు దాడి చేస్తున్నట్లు స్థానికులు, మద్యం దుకాణం వారు తెలిపారు.మద్యం దుకాణం వారు 100కు సమాచారం ఇవ్వగా అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని ఎంతగా వారించినా వినకుండా అసభ్యంగా మాట్లాడుతూ ఎదురు తిరిగారు. ఇలా' మంత్రి రాజన్న' అని వాహనం వెనకాల స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఫోటోతో మున్సిపల్ వీధులలో అలజడి సృష్టిస్తున్న వీళ్లకు ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని తెలుస్తోంది. అందుకే వీరిపై ఫిర్యాదు చేసేందుకు అందరూ భయపడుతున్నారు. ఇలా రోజురోజుకు చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ నాయకుల ఆగడాలు, దౌర్జన్యాలు, అరాచకాలు మితిమీరి పోతూ ఉండడంతో ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ఇక్కడ జరుగుతున్న పరిస్థితులు తెలుసుకొని.. అనుచరులను కట్టడి చేయాలని.. లేదంటే ప్రశాంతంగా ఉండే చండూరు మున్సిపాలిటీ మునుముందు గొడవలకు, కక్షలకు, నిలయంగా మారే అవకాశముందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ యువకులే మున్సిపాలిటీలోని స్తంభాలకు మంత్రి రాజన్న అనే బ్యానర్లు కట్టి కలకలం రేపారు.

# మాజీ కౌన్సెర్ శ్రీనాథ్, మాజీ ఉప సర్పంచ్ దండు సంతోష్ టీ ఆర్ స్ లో





**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;**మున్సిపల్ ఎన్నికలు రాబోతున్న తరుణంలో శంకర్ పల్లి మున్సిపాలిటీలో రాజకీయాల్లో పెను మార్పులు జరుగుతున్నాయి. గతంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మళ్లీ బుధవారం మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ టిఆర?స్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్ ఎమ్మెల్యే నివాసంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ చేరికలతో శంకర్ పల్లి మునిసిపాలిటీలో గులాబీ పార్టీకి మరింత బలం చేకూరినట్లు రాజకీయ వర్గాలు అంటున్నాయి. శంకర్ పల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గండేటి శ్రీనాథ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గండు సంతోష్, వడ్డే మహేష్ లు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. వీరిని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ గతంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో పెరుగుతున్న నమ్మకమే ఇటువంటి చేరికలకు కారణమని తెలిపారు. శంకర్ పల్లి మండలంలో, మున్సిపాలిటీలలో పార్టీని మరింత పటిష్టం చేయడంలో కొత్తగా చేరిన నాయకుల అనుభవం, ప్రజా సంబంధాలు కీలకపాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించడం ఖాయమని అన్నారు. ఈ సందర్భంగా చేరిన నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంపై పూర్తి విశ్వాసంతో పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తామని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే బి ఆర్ ఎస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి పిఎసిఎస్ మాజీ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ డి. గోవర్ధన్, మండల టిఆర?స్ పార్టీ అధ్యక్షులు గండిచెర్ల గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాల చిన్న నరసింహులు టిఆర?స్ సీనియర్ నాయకులు అడ్వకేట్ ఉపేందర్ రెడ్డి, ఏ జాజ్ పాల్గొన్నారు.

# వార్షిక పరీక్షల కోసం విద్యార్థులను సమర్థవంతంగా సిద్ధం చేయాలని

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**






**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు)** రామాయంపేట పట్టణంలోనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలుర లో టెన్త్ క్లాస్ ప్రత్యేక తరగతులను కలెక్టర్ పరిశీలించారు. వార్షిక పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచే లక్ష్యంతో, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వారికి అదనపు తరగతులు నిర్వహించలని తెలిపారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ వల్ల నాణ్యమైన విద్యను అందించడం ద్వారా మెరుగైన ఫలితాలు ఉంటాయన్నారు. అనంతరం కలెక్టర్ ఉపాధ్యాయుల బోధన శైలిని పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. గణితం, సైన్స్, ఇంగ్లీష్ వంటి ముఖ్యమైన సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు పెట్టాలని ఆదేశించడం జరిగిందని అన్నారు.ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ జోన్ ఏసిపి కార్యాలయం లో అరైవివ్, అలైవ్ కార్యక్రమం.

**- ముఖ్య అతిథిగా డిసిపీ ఎన్. వెంకట రమణ**






**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**

మేడ్చల్ జిల్లా మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ కుషాయిగూడ జోన్ ఏసీపీ కార్యాలయంలో అరైవ్ అలైవ్ కార్యక్రమంపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి అదనపు డీసీపీ ఎన్.వెంకట రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రయాణాలు సాగించే ప్రజలు సురక్షితంగా ప్రయాణించి ఇంటికి తిరిగి వెళ్లాలనే ఉద్దేశ్యంతో అరైవ్ అలైవ్ అనే 10 రోజుల కార్యక్రమాన్ని తీసుకుని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో పోలీసులు అవగాహన సదస్సులు, కార్యక్రమాలు ఏర్పాటు చేశామని మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ అదనపు డీసీపీ ఎన్.వెంకట రమణ తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం అన్నివర్గాల ప్రజల్లోకి వెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. అందుకోసం అన్ని కాలనీలలో, ప్రధాన కూడళ్లలో, కమ్యూనిటీ హాళ్లలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆటో డ్రైవర్లు, వాహనాదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని కోరారు. ముఖ్యంగా వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, సెల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, రాంగ్ సైడ్ లో ఓవర్ టేక్ చేయరాదని తెలిపారు. అలాగే సీట్ బెల్ట్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపరాదని, సిగ్నల్ జంప్ చేయరాదని తెలిపారు. రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడంతో పలు ప్రాంతాల్లో ప్రజలు, వాహనదారులు ప్రమాదాలకు గురై తమ విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అదనపు డీసీపీ ఎన్.వెంకటరమణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడిపి సురక్షితంగా ఇంటికి వెళ్లాలని మీకోసం మీ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తుంటారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఏసీపీ వై. వెంకట్ రెడ్డి, కుషాయిగూడ సీఐ ఎల్.భాస్కర్ రెడ్డి, ఎస్సైలు సుధాకర్ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యా- ఉచిత వైద్యం"ఎన్నికల మ్యాని ఫెస్టో లో ప్రకటించాలి. కవిత కు వినతి పత్రం

**--తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర కమిటీ ప్రతినిధి బృందం**







**, కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**

మేడ్చల్ జిల్లా కాప్ర మండలం తెలంగాణ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత ని హైదరాబాద్ జాగృతి కేంద్ర కార్యలయం లో తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర కో-ఆర్డినేటర్ కర్రే సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు నకిరేకంటి సతీష్, కారిపోతుల రాజ్ కుమార్ లు కవిత ని కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర కో-ఆర్డినేటర్ కర్రే సత్యనారాయణ మాట్లాడుతూ" నాణ్యమైన ఉచిత విద్య - మెరుగైన ఉచిత వైద్యం " పై తెలంగాణ యువజన సంఘము ఆధ్వర్యంలో గత కొంత కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా పోరాడుతున్నామని కవిత కు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ బికళాశాల లో జరిగిన సెమినార్ లో "విద్యా- వైద్య" రంగాలలో గల మేధావులతో సెమినార్ విజయవంతం గా నిర్వహించిన సందర్భంగా అన్ని రాజకీయ పార్టీ లు భవిష్యత్తు లో తమ మ్యాని ఫెస్టో లలో "ఉచిత నాణ్యమైన విద్యా- మెరుగైన ఉచిత వైద్యం అందిస్తాం " అని ప్రకటించి, అధికారం లో కి వచ్చిన వెంటనే అమలు చేయాలని కోరుతూ అన్ని రాజకీయ పార్టీల అధిష్టానన్ని ఒప్పించి అమలు కై పోరాడాలని ఏకైక తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు.తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు ఆదేశాల మేరకు కవిత నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రము లో భవిష్యత్తు లో ఆవిర్భావించనున్న కొత్త పార్టీ లో మూల సిద్ధాంతం గా మరియు మ్యాని ఫెస్టో లో ప్రజలకు "ఉచిత నాణ్యమైన విద్యా- మెరుగైన ఉచిత వైద్యం" కల్పించే హామీ ప్రకటన చేయగలరని తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేయడం జరిగింది అని.కవిత సానుకూలంగా స్పందించి, తమ మ్యాని ఫెస్టో లో తప్పకుండా ఉచిత నాణ్యమైన విద్యా- మెరుగైన ఉచిత వైద్యం హామీ ప్రకటిస్తామని కల్వకుంట్ల కవిత తెలియజేసారని రాష్ట్ర కో-ఆర్డినేటర్ కర్రే సత్యనారాయణ తెలిపారు

# మేడారం మహాజాతరకు సింగరేణి సన్నద్ధం

**- 56 మంది రెస్క్యూ, స్విమ్మర్, స్కౌట్స్ నియామకం**
**- జంపన్నవాగు, గద్దెల ప్రాంగణంలో విధులు**



**వరంగల్:** మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు సింగరేణి సమాయత్తమవుతోంది. ప్రతీ జాత ర లాగానే ఈసారి కూడా జరిగే జాతరలో విధులు నిర్వర్తించేందుకు మూడు విభాగాల సిబ్బందిని సింగరేణి ఎంపిక చేసింది. జాతరకు వారం రోజుల ముందు నుంచి విధుల్లో చేరి జాతర పూర్తిగా ముగిసే వరకు పని చేసేందుకు ప్రణాళికలు రూపొందించు కున్నారు. ఇందులో భూపాలపలి కేంద్రం నుంచి రెండు విభాగం తరలివెళ్లగా.. ఈ నెల 25వ తేదీన మరో విభాగం తరలివెళ్లేలా సిద్ధమవుతున్నారు. మూడు విభాగాల్లో 56 మంది.సింగరేణి ఏరియాలో మూడు విభాగాల్లో పని చేస్తున్న 56 మందిని సింగరేణి యాజ మాన్యం ఎంపిక చేసింది. వీరిలో రెస్క్యూ విభాగం నుండి 20మంది, స్విమ్మర్స్? 16 మం ది, స్కౌట్స్? విభాగం నుండి 20 మంది జాతర లో విధులు నిర్వర్తించనున్నారు. వీరందరికి సింగరేణి ఏరియా జనరల్? మేనేజర్? ఏనుగు రాజేశ్వర్?రెడ్డి ఇప్పటికే దిశానిర్దేశం చేశారు. తల్లుల సన్నిధిలో సేవ చేసే భాగ్యం రావ డం ఆనందంగా భావించాలని సూచించారు.ప్రధాన విధులివే. .మేడారం జాతర సక్సెస్ కావాలంటే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే నే అది సాధ్యమవుతోంది. అయితే, కొన్ని ప్రధాన శాఖల్లోని వారు ఎంతో బాధ్యతాయు తంగా విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. వీరి విధుల నిర్వహణతోనే వచ్చే భక్తులకు సేవలు అందనున్నాయి. అయితే, కొన్ని ప్రధాన శాఖ ల అధికారులు, సిబ్బంది మరింత సమర్థతతో పని చేయాల్సి ఉంటుంది. ఇదే తరహాలో సింగరేణిలో పనిచేసే ఈ మూడు విభాగాల సిబ్బంది విధులు సైతం కీలకమే కానున్నా యి. విధులకు తరలివెళ్లే రెస్క్యూటీమ్ 20మంది గద్దెల ప్రాంగణంలో విధులు ఉండనున్నారు. ఇక్కడ భక్తులకువె దరయ్యే సమస్యలపై వీరు సత్వరమే స్పందిం చనున్నారు.పధానంగా ఏదైన అనుకొని ప్రమాదం జరిగితే ఫస్ట్? ఎయిడ్? చేయడం, సీపీఆర్ చేయడం, త్వరితగతిన వైద్య సదుపాయం అందించేలా చూడటం వంటివి చేస్తారు. అలాగే, 16 మంది స్విమ్మర్స్? జంపన్న వాగులో ఉంటూ ప్రమాదమేమైనా చోటు చేసుకుంటే వెంటనే స్పందించనున్నారు. నిరంతరాయంగా ఈ స్విమ్మర్స్? విధులు ఉండనున్నాయి. ఇక స్కౌట్స్? సిబ్బంది జంపన్నవాగు సమీపంలోనే అందుబాటులో ఉంటూ తలనీలాలు సమర్పించే వారు నీళ్లలో వాటిని వేయకుండా, క్యూలైన్లో వేచి చూసేవారికి వాటర్? బాటిళ్లు అందించడం, పరిసరాలను ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్మికులచే శుభ్రం చేయించే ప్రధాన విధులు వీరంతా నిర్వహించనున్నట్లు అధికారులు ప్రకటించారు.

# ట్రాఫిక్ చలాన్లు బలవంతంగా వసూలు చేయట్నద్దన్న హైకోర్టు




**హైదరాబాద్ :**న్యాయస్థానం ఆదేశాలన్నా.. చట్టాలన్నా కొందరు పోలీసులకు లెక్కలేదు. 'కోర్టు తీర్పులు మాకు వర్తించవు.. మేము చెప్పిందే చట్టం' అనే ధోరణిలో హైదరాబాద్ నగరంలోని కొం దరు ట్రాఫిక్ పోలీసులు సాగిస్తున్న అరాచకం ఇప్పుడు చర్చ నీయాంశంగా మారింది. వాహన చలాన్ల వసూళ్ల విషయంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను క్షేత్రస్థాయిలో ఖాకీలు బేఖాతరు చేస్తున్నారు. రాష్ట్రంలో ట్రాఫిక్ చలాన్ల పేరుతో వాహ నదారులను వేధిస్తున్న తీరుపై మంగళవారం తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. పెండింగ్ చలాన్ల కోసం వాహన దారులను రోడ్లపై ఆపి బలవంతం చేయవద్దని ధర్మాసనం స్పష్టంగా ఆదేశించింది. వాహనాల తాళాలు లాక్కోవడం, వాహనాలను సీజ్ చేయడం వంటి చర్యలు చట్టవిరుద్ధమని కోర్టు తేల్చి చెప్పింది. ఒకవేళ వాహనదారులు స్వచ్ఛందంగా చెల్లిస్తేనే జరిమానా తీసుకోవాలని, లేని పక్షంలో చట్టప్రకారం నోటీసులు పంపాలే తప్ప రోడ్లపై వేధించకూడదని హైకోర్టు నిక్కచ్చిగా పేర్కొంది.హైకోర్టు ఆదేశాలు వెలువడి 24 గంటలు కూడా గడవకముందే. సికింద్రాబాద్‌లోని టివోలీ క్రాస్ రోడ్స్ వద్ద పరిస్థితి దీనికి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. అక్కడ విధుల్లో ఉన్న ఒక కానిస్టేబుల్ యథేచ్ఛగా వాహనాలను ఆపుతూ.. జరి మానాలు చెల్లించాల్సిందేనని వాహనదారులపై ఒత్తిడి తెస్తున్నా రు. చట్టాన్ని గౌరవించి, హైకోర్టు ఉత్తర్వుల గురించి ప్రస్తావి ంచిన వాహనదారుల పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు అత్యంత అహంకారపూరితంగా ఉంది. హైకోర్టు ఉత్తర్వులను ఎందుకు ఉల్లంఘిస్తున్నారని ఓ వాహనదారుడు ప్రశ్నించగా.. అక్కడే బూత్‌లో ఉన్న మరో కానిస్టేబుల్ నుంచి విస్తుపోయే సమాధానం వచ్చింది. 'నువ్వు ఎవరికైనా ఫిర్యాదు చేసుకో.. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో' అంటూ అత్యంత దురుసుగా, అహంకారంతో సమాధానం ఇవ్వడం అక్కడి పోలీసుల బరితెగింపునకు అద్దం పడుతోంది. న్యాయస్థానం పట్ల గానీ, వ్యవస్థ పట్ల గానీ కనీస గౌరవం లేకుండా ప్రవర్తిస్తున్న తీరుపై పౌర సమాజం మండిపడుతోంది.సాధారణంగా ప్రజలు చట్టాన్ని గౌరవించాలని చెప్పే పోలీసులే.. ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును తుంగలో తొక్కుతుంటే ఇక సామాన్యుడికి రక్షణ ఎక్కడ అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. టివోలీ చౌరస్తాలో నిత్యం వందలాది వాహనదారులు ఈ వేధింపులకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు ఏసీ గదుల్లో కూర్చొని నిబంధనలు చెప్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం కానిస్టేబుళ్లు తమ 'కోటా' వసూళ్ల కోసం కోర్టు తీర్పులను కూడా లెక్కచేయడం లేదు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ ప్రజలను వేధిస్తున్న సదరు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. చట్టం అందరికీ ఒక్కటేనని.. పోలీసుల అహంకారానికి ముకుతాడు వేయాల్సిన సమయం వచ్చిందని బాధితులు చెబుతున్నారు.

# ఈ సమయంలోనే ఫోన్ ట్యాపింగ్ విచారణ ఎందుకు



**హైదరాబాద్, జనవరి 21:** ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. గుంపు మేస్త్రీ, గుంట నక్క కలిసే ఉన్నారంటూ విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో డ్రామా మొదలుపెట్టారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలోనే ఎందుకు విచారణ చేపట్టారని ఆమె ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇప్పట్లో తుది దశకు చేరుతుందని తాను అనుకోవడంలేదని ఆమె చెప్పారు. విచారణ వల్ల తనలాంటి బాధితులకు న్యాయం జరుగుతుందని భావించటంలేదని కవిత అన్నారు.సికింద్రాబాద్‌ను జిల్లా చేయాల్సిందేపొలిటికల్ పవర్ బలహీన వర్గాలకు వచ్చినప్పుడే ఆ సమాజం బాగుపడుతుందన్నారు కవిత. చాలామంది ఎన్నికల్లో పోటీచేస్తామని అడుగుతున్నారని.. కానీ జాగృతి పూర్తిస్థాయి రాజకీయ పార్టీ కాలేదని వెల్లడించారు. యువత, మహిళలు ఎక్కడ పోటీచేసినా జాగృతి మద్దతిస్తుందని ఆమె స్పష్టం చేశారు. బీఆర?స్, కాంగ్రెస్ నేతలు బీసీలను మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం వాటా ఇవ్వకుండానే ప్రభుత్వం ఎన్నికలకు వెళుతోందని విమర్శించారు. జిల్లాల పునర్విభజన ఎప్పుడు జరిగినా సికింద్రాబాద్‌ను జిల్లా చేయాల్సిందేనని కవిత డిమాండ్ చేశారు. పీవీ.నరసింహారావు పేరు ఏదో ఒక జిల్లాకు పెట్టాలని కూడా కవిత కోరారు.ఉద్యమకారులను పట్టించుకోలేదు. తెలంగాణ ఉద్యమకారులు ముచ్చర్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా తెలంగాణ జాగృతి కార్యాలయంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.. ఆయన విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడు తూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఉద్యమకారులను పట్టించుకో లేదని విమర్శించారు. ట్యాంక్‌బండ్ మీద ఆంధ్రా వారి విగ్రహాలు తప్ప తెలంగాణ మహనీయులవి లేవని.. వాళ్ల విగ్రహాలు తొలగించాలని తాము అనటం లేదని.. అవసరం వస్తే తప్పుదం టూ వ్యాఖ్యానిం చారామె. అమరజ్యోతిపై అవినీతి మరకలు పడ్డాయని, అందుకే దాన్ని ఓపెన్ చేయడంలేదని కవిత అన్నారు

# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అల్లుడు రేవంత్ బంధువు సృజన్ రెడ్డి చుట్టూ పొలిటికల్ వార్




**హైదరాబాద్, జనవరి 21:** తెలంగాణ రాజకీయాల్లో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం.. సింగరేణి కాంట్రాక్టుల అంశం ఇప్పుడు అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంధువు సృజన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని బీఆర?స్ చేస్తున్న విమర్శలపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఘాటుగా స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ ఎదుర్కొంటున్న మాజీ మంత్రి హరీష్ రావు, ప్రజల దృష్టిని మళ్లించేందుకే సృజన్ రెడ్డి పేరును తెరపైకి తెస్తున్నారని ఆయన ఆరోపించారు.సృజన్ రెడ్డి చుట్టూ రాజకీయ విమర్శలు.సృజన్ రెడ్డికి సింగరేణి కాంట్రాక్టులు కట్టబెట్టారని బీఆర?స్ నేతలు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సృజన్ రెడ్డి కేవలం ముఖ్యమంత్రికి దూరపు బంధువు మాత్రమే కాదని.. ఆయన బీఆర?స్ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డికి స్వయానా అల్లుడనే విషయాన్ని గుర్తు చేశారు. గత బీఆర?స్ ప్రభుత్వ హయాంలోనూ సృజన్ రెడ్డితో పాటు ప్రతిమా శ్రీనివాస్, హర్ష వంటి వారికి కాంట్రాక్టులు దక్కాయని.. అప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడెందుకని ప్రశ్నించారు. తన అల్లుడిని ఎందుకు బద్నాం చేస్తున్నారంటూ గతంలోనే కందాల ఉపేందర్ రెడ్డి స్వయంగా కేటీఆర?ను నిలదీశారని ఆయన పేర్కొన్నారు.విచారణను పక్కదారి పట్టించే కుట్ర.ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ ముమ్మరమవుతున్న కొద్దీ బీఆర?స్ నేతల్లో వణుకు మొదలైందని.. అందుకే ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఎంపీ విమర్శించారు. సొంత ఇంటి అల్లుడి ఫోన్ కూడా ట్యాప్ చేశారని గతంలో కవిత చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. 2014 నుంచి 2026 వరకు సింగరేణిలో జరిగిన పరిణామాలపై పూర్తిస్థాయి దర్యాప్తు జరగాలని.. దీనిపై కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి హరీష్ రావు, కేటీఆర్ లేఖ రాయాలని ఆయన సవాల్ విసిరారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం చర్చలు జరిపిన అంశాలపై లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించడం కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని కొట్టిపారేశారు.సిట్ దర్యాప్తుపై స్పష్టత..ఫోన్ టాపింగ్ ద్వారా సేకరించిన సమాచారాన్ని గత పాలకులు ఎలా దుర్వినియోగం చేశారో త్వరలోనే ఆధారాలతో సహా బయటపడుతుందని కిరణ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కేటీఆర్, హరీష్ రావుల బంధువులకు సింగరేణిలో పెద్ద ఎత్తున కాంట్రాక్టులు కట్టబెట్టారని, అప్పటి అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే ఇప్పుడు సృజన్ రెడ్డి పేరును వాడుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్ర సంపదను దోచుకునే ఉద్దేశం ముఖ్యమంత్రికి లేదని.. చట్టప్రకారమే విచారణలు సాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

# వరంగల్‌లో ఉమెన్ కమాండో ఫోర్స్ టీం రుద్రమ



**వరంగల్:** పోలీస్ కమిషనరేట్ సరికొత్త చరిత్ర సృష్టించింది. మహిళా శక్తికి నిదర్శనంగా, రాణి రుద్రమదేవి వీరత్వాన్ని పుణికి పుచ్చుకున్నట్లుగా 'రుద్రమ' మహిళా పోలీస్ కమాండో బృందం రణక్షేత్రంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమైంది. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వినూత్న ఆలోచనతో.. తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా వరంగల్‌లో ఈ ఉమెన్స్ స్పెషల్ పోలీస్ ఫోర్స్ రూపుదిద్దుకుంది. కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా, అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లోనూ శత్రు వుల గుండెల్లో నిద్రపోయేలా ఈ బృందానికి కఠిన శిక్షణ ఇచ్చా రు.ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో శిక్షణ పూర్తి చేసుకున్న 40 మంది మహిళా కానిస్టేబుళ్లలో అత్యంత ప్రతిభావంతులైన 21 మందిని ఈ ప్రత్యేక విభాగం కోసం ఎంపిక చేశారు. ఈ టీంలో కేవలం శారీరక ధృడత్వమే కాకుండా, మేధోపరమైన సత్తా ఉన్న వారు కూడా ఉన్నారు. బాస్కెట్?బాల్, హ్యాండ్?బాల్ వంటి క్రీడల్లో రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన వారితో పాటు ఎమ్మెస్సీ, ఎంసీఏ, ఎంబీఏ వంటి ఉన్నత విద్యావంతులు కూడా 'రుద్రమ' సైనికు లుగా మారడం విశేషం.రుద్రమ టీంకు అందించిన శిక్షణ సాధారణమైనది కాదు. సుమారు నెలన్నర పాటు దేశంలోని ప్రతిష్ఠాత్మక , గ్రేహౌండ్స్ తరహాలో కఠినతరమైన కమాండో ట్రైనింగ్‌ను వీరికి ఇప్పించారు. నిత్యం 10 కిలోమీటర్ల పరుగు, రోప్ క్లైంబింగ్, అడవుల్లో కూంబింగ్ వంటి సవాళ్లను వీరు అధిగమించారు. ముఖ్యంగా ఏకే-47, ఎస?ఎ?ర్ వంటి భారీ ఆయుధాలను వాడటంలో వీరు ఆరితేరారు. కళ్లకు గంతలు కట్టుకుని సెకన్ల వ్యవధిలో వెపన్స్?ను విడదీయడం, తిరిగి అమర్చడం వంటి 'బ్లైండ్ ఫోల్డ్' విద్యలో వీరు అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారు.కేవలం యుద్ధ తంత్రాలే కాకుండా.. ఆపద సమయాల్లో తోటి వారిని రక్షించడం, మ్యాప్ రీడింగ్ ద్వారా అడవుల్లో గమ్యాన్ని చేరడం వంటి సాంకేతిక అంశాల్లోనూ వీరికి పట్టు సాధించారు. కరాటే వంటి ఆత్మరక్షణ విద్యలతో పాటు మానసిక ప్రశాంతత కోసం యోగా, ధ్యానంలోనూ శిక్షణ పొందారు. ఇప్పుడు ఒక శక్తివంతమైన ఆయుధంగా మారింది.

## ఇంటి నుంచి కేసు నమోదు చేసే అవకాశం




**హైదరాబాద్ :**మహిళలు చదువుకోవడానికి పాఠశాలకు, కార్యాలయాలకు వెళ్లే సందర్భాల్లో ఆకతాయిల నుంచి అనేక ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితులను చూస్తూనే ఉన్నాం. ఇలాంటి సందర్భాలలో వారిలో వారే బాధపడుతూ విషయాన్ని ఎవరికీ చెప్పలేక, ఏం చేయాలో తెలియక ఎందరో వనితలు దిక్కుతోచని స్థితిలో ఉంటున్నారు. ఇలాంటి వారికి అండగా నిలిచేందుకు పోలీస్ శాఖ ముందడుగు వేసింది. కొన్ని ప్రత్యేక నేరాల్లో బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఫిర్యాదు చేసుకొనే విధానానికి శ్రీకారం చుట్టింది.ఇలాంటి ప్రత్యేక సందర్భాల్లో పోలీసులే బాధితుల ఇంటికి వెళ్లి కేసు నమోదు చేయాలని రాష్ట్ర పోలీస్ శాఖ నిర్ణయించింది. తీవ్రమైన నేరం బారిన పడినప్పుడు బాధితులు మానసిక ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని పోలీస్ శాఖ ఈ సౌలభ్యాన్ని కల్పించబోతోంది. ఈ విధానం అమలుకు సీఐడీ ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్‌వోపీ) రూపొందించింది. తెలంగాణ వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషలు, స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌వో)లు ఈఎస్‌వోపీని అనుసరించాలని సీఐడీ చీఫ్ చారుసిన్హా ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు : నేరం జరిగినట్లు సమాచారం అందిన వెంటనే స్పందించి జీరో ఎఫ్ఐఆర్ సహా ఏ రూపంలోనైనా కేసు నమోదు చేయాలని భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) నిబంధనలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో బాధితుల గౌరవానికి, హక్కులకు భంగం కలిగించకుండా పోలీస్ సేవలందించడమే లక్ష్యంగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు సీఐడీ ప్రకటించింది. బాధితులు పోలీస్? స్టేషన్?కు వెళ్లాల్సిన అవసరం లేకుండానే ఎఫ్?ఐఆర్? నమోదు చేయాలని నిర్ణయించడం దేశంలోనే తొలిసారి కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## వీధి కుక్కల హత్యలపై యాచారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు



**రంగారెడ్డి జిల్లా, జనవరి 21:** ఇటీవల దేశ వ్యాప్తంగా వీధి కుక్కలపై దాడులు, వాటిని హతమార్చడం వంటి ఘటనలు తరచూ వెల్లువెత్తుతూనే ఉన్నాయి. ఈ ఘటనలపై పలుచోట్ల యానిమల్ లవర్స్ ఫిర్యాదులు చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా.. వీధి కుక్కలను హతమార్చిన ఘటనపై యాచారం పోలీస్ స్టేషన్?లో కేసు నమోదైంది. సదరు గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం సుమారు 100 వీధి శునకాలను హతమార్చిన విషయం స్థానికంగా చర్చనీయాంశమైంది.ఈ ఘటనపై ఢిల్లీకి చెందిన 'స్ట్రే యానిమల్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా' వీధి కుక్కల సంరక్షణ ప్రతినిధులు యాచారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ నందీశ్వర్?రెడ్డి తెలిపారు. ఇటీవల కామారెడ్డి, హన్మకొండ జిల్లాల్లోనూ వరుసగా కుక్కలను హతమార్చుతున్న వార్తలపై జంతు ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రేమజంటను కారులో బలవంతంగా తీసుకెళ్లి



**మెదక్, జనవరి 21:** నర్సాపూర్ మండలం చాకరిమెట్ల అటవీ ప్రాంతంలో దారుణ సంఘటన జరిగింది. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం సూరయికుంట తండాకు చెందిన దేవీసింగ్ అనే యువకుడిపై కొందరు గుర్తుతెలియని వ్యక్తులు విచక్షణా రహితంగా దాడి చేశారు. యువకుడిపై దాడికి ప్రేమ వ్యవహారమే కారణంగా తెలుస్తోంది. సంగారెడ్డి జిల్లా కంది మండలం బ్యాతోల్ గ్రామానికి చెందిన ఓ యువతితో దేవీసింగ్?కు ప్రేమ వ్యవహారం ఉంది. నర్సాపూర్ బస్టాండ్ వద్ద ప్రేమజంట ఉన్న సమయంలో కొందరు దుండగులు అక్కడకు వచ్చి.. అమ్మాయితో పాటు యువకుడినీ కారులో బలవంతంగా తీసుకెళ్లారు.ఆపై.. చాకరిమెట్ల అటవి ప్రాంతంలో యువకుడిపై హత్యాయత్నానికి పాల్పడ్డారు. దుండగుల దాడిలో దేవీసింగ్ తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం హైదరాబాద్?లోని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై యువకుడి కుటుంబ సభ్యులు నర్సాపూర్ పోలీస్?స్టేషన్?లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.యవకుడిపై దాడి జరిగిన స్థలాన్ని పరిశీలించారు పోలీసులు. అయితే యువకుడిపై దాడికి పాల్పడింది ఎవరు? ప్రేమ వ్యవహారమే కారణమా.? లేక ఇంకేదైనా ఉందా.? అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ కేసును త్వరలోనే ఛేదించి నిందితులను పట్టుకుంటామని పోలీసులు చెప్పారు.

## ప్రతి సెమిస్టర్‌లో 75 శాతం హాజరు విధిగా ఉండాలి



**రామగిరి, జనవరి 21 :** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల?ని, ఆ దిశగా ప్రతి విద్యార్థి ప్ర?తి సెమిస్టర్ లో 75 శాతం హాజరు ఉండేలా చూడాల?ని లేని పక్షంలో పరీక్షలకు అనుమతించవద్దని ఎంజీయూ వీసీ ప్రొ.ఖాజా అల్తాఫ్ హుస్సేన్ డిగ్రీ క?ళాశాల?ల ప్రిన్సిపాల్స్?కు సూచించారు. ఎంజీయూ పరిధిలోని ఉమ్మడి న?ల్ల?గొండ? జిల్లా వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్?కు బుధవారం ఎంజీయూలో అకాడమిక్ అంశాలపై వర్సిటీ ఆడిట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉన్నత విద్యా మండలి సూచనల మేరకు నైపుణ్యాభివృద్ధికి ప్రతి విద్యా సంస్థ కృషి చేయాలన్నారు.అంతే కాకుండా ప్రతి కళాశాలలో విద్యార్థులు, అధ్యాప?కులకు విధిగా బయో మెట్రిక్ హాజరు అమలు చేయాలన్నారు. మన ప్రాంత విద్యార్థులు పోటీ ప్రపంచంలో రాణించేలా విద్యా ప్రణాళికలు ఉండాలని ఆకాంక్షించారు. రిజిస్ట్రార్ ప్రొ.అల్వాల రవి మాట్లాడుతూ.. పలు అకాడమిక్ అంశాలను తెలిపారు. ఆడిట్ సెట్ డైరెక్టర్ డా. వై. ప్రశాంతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆడిట్ సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.జయంతి, సీనియర్ అసిస్టెంట్ సరిత, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## కాకినాడ పీబీసీ కాల్వలో స్పిరిట్ లారీ బోల్తా ప్రజలకు అధికారుల హెచ్చరికలు



**కాకినాడ, జనవరి 21:** తొండంగి మండలం ఏవీ నగరం పీబీసీ కాల్వలో ఓ స్పిరిట్ లారీ అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో కాల్వలో స్పిరిట్ కలిసిపోయి నీరంతా కలుషితమైంది. పీబీసీ కాల్వ ద్వారా తొండంగి మండలంలోని 16 గ్రామాలకు తాగునీటి సరఫరా అవుతోంది. ఈ ప్రమాదం వల్ల ఏవీ నగరం పంపింగ్ స్కీమ్ నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. విషయం తెలిసిన వెంటనే అధికారులు అప్రమత్తమయ్యారు. తాత్కాలికంగా ఆ నీటిని తాగవద్దని ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.ఈ విషయమై తుని నియోజకవర్గ ఎమ్మెల్యే యనమల దివ్య స్పందించారు. అధికారులతో మాట్లాడి ప్రత్యామ్నాయ నీటి సరఫరా ఏర్పాట్లు చేయమని సూచించారు. శుభ్రమైన తాగునీరు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇది ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన విషయం కావడంతో.. సమస్యా పరిష్కారం కోసం అధికారులతో ఎమ్మెల్యే చర్చలు నిర్వహించారు. ప్రస్తుతం.. కాల్వలో నీటిని శుభ్రం చేసే పనులు, ప్రత్యామ్నాయ సరఫరా ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. ప్రజలు హెచ్చరికలను పాటించి, బాటిల్ వాటర్ లేదా ఇతర సురక్షిత మార్గాల్లో తాగునీటిని వాడాలని సూచిస్తున్నారు. ఈ సమస్య త్వరగా పరిష్కారమయ్యేలా అధికారులు చర్యలు చేపట్టారు.

## చట్ట సభల్లో నో వర్క్ నో పే స్పీకర్ అయ్యన్న సంచలన కామెంట్స్



**అమరావతి, జనవరి 21:** లక్నోలో జరుగుతున్న అఖిల భారత సభాపతుల సమావేశంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నో వర్క్.. నో పే' అనే విధానం చట్టసభల్లోనూ రావాలని ఆయన అన్నారు. దానికి అనుగుణంగా చట్టం చేయాలని.. దానికి సభాపతుల సదస్సులో తీర్మానం చేయాలని ఆయన ప్రతిపాదించారు. ఆయా విభాగాల్లో ఉద్యోగులు విధులకు హాజరు కాకపోతే.. సంబంధిత అధికారులు క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం సహా వారి వేతనాలు నిలిపి వేస్తున్నారన్నారు. మరి తాము ఎన్నుకున్న ఎమ్మెల్యేలు సభకు రానప్పుడు ఎందుకు చర్యలు తీసుకోరని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అయ్యన్న తెలిపారు.2024 ఎన్నికల తర్వాత అసెంబ్లీకి ఒక్కరోజు కూడా రానివారు ఉన్నారని.. కనీసం సభలో జరిగే ప్రశ్నోత్తరాలు, చర్చల్లోనూ పాల్గొనడం లేదని ఏపీ స్పీకర్ పేర్కొన్నారు. దీనివల్ల తమను ఎన్నుకున్న ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ఇలా సభకు హాజరు కాకపోవడం వలన ప్రజల దృష్టిలో సభ్యులు చులకనవుతున్నారని చెప్పుకొచ్చారు. సభకు హాజరు కాకుండానే వారు వేతనాలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సమస్య పరిష్కారంగా.. 'నో వర్క్.. నోపే' విధానానికి అనుగుణంగా చట్టం చేయాలని.. అఖిల భారత సభాపతుల సదస్సులో తీర్మానం చేయాలని కోరారు. సభకు రానివారిని రీకాల్ చేసే హక్కు ప్రజలకు కల్పించేలా చట్టం చేయాలని ఏపీ స్పీకర్ ప్రతిపాదించారు.

## ఏపీ రాజధానిగా అమరావతి చట్టబద్ధతకు రంగం సిద్ధం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని చట్టబద్ధంగా ప్రకటించేందుకు రంగం సిద్ధమైంది. అమరావతిని రాజధానిగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి అధికారికంగా వినతిపత్రం సమర్పించింది. 2024 జూన్ 2తో ఉమ్మడి రాజధాని గడువు ముగియడంతో.. ఏపీకి రాజధానిని తప్పక ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో, రాజధానిగా అమరావతి ఎంపిక ప్రక్రియ, నిర్మాణ కార్యక్రమాలపై వివరాలను కూడా కేంద్రానికి నోట్ ద్వారా అందించారు.ఈ విషయమై.. కేంద్రం ఇప్పటికే అన్ని మంత్రిత్వ శాఖల నుంచి అభిప్రాయాలు సేకరించేసి, నీతి ఆయోగ్ అభిప్రాయాన్ని కూడా కోరినట్లు సమాచారం. ఈ ప్రక్రియ పూర్తయ్యాక పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి అమరావతిని రాజధానిగా చట్టబద్ధంగా ప్రకటించేందుకు కేంద్రం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏపీ ప్రభుత్వం సూచించిన ప్రకారం.. 2024 జూన్? 2 నుంచి అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటించేందుకు అన్ని చర్యలు కొనసాగుతున్నాయని తెలుస్తోంది.

## డ్వాక్రా మహిళలకు కీలక బాధ్యతలు.



**అమరావతి, జనవరి 21:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు కీలక బాధ్యతలు అప్పగిస్తోంది. గ్రూపుల్లోని మహిళలకు ఆధునిక సాంకేతికతను అందించేందుకు చర్యలు చేపట్టింది. డ్వాక్రా గ్రూపుల్లో యాక్టివ్?గా ఉండే మహిళల్ని 'ఈ-నారీ'లుగా ఎంపిక చేసి, వారికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించనుంది. ప్రస్తుతం సంఘాల వివరాలను సీసీలు, ఏపీఎంలు మ్యాపింగ్ చేస్తున్నారు. ఎంపిక పూర్తయ్యాక, సీఆర్పీలతో కలిసి వారికి శిక్షణ ఇస్తారు. ఈ కొత్త కార్యక్రమం ద్వారా, డ్వాక్రా గ్రూపుల్లోని మహిళలు సాంకేతికతను సులభంగా నేర్చుకుంటారు. 'ఈ-నారీ'లుగా ఎంపికైన వారికి ప్రత్యేక శిక్షణ ఉంటుంది. ఈ శిక్షణతో వారు తమ సంఘాల కార్యకలాపాలను మరింత మెరుగ్గా నిర్వహించగల రు.ప్రస్తుతం, సీసీలు, ఏపీఎంలు డ్వాక్రా సంఘాల వివరాలను సేకరిస్తున్నారు. ఈ సమాచారం ఆధారంగా, ఎవరు 'ఈ-నారీ'లుగా ఎంపిక కావాలో నిర్ణయిస్తారు. ఎంపిక ప్రక్రియ పూర్తయిన తర్వాత, వారికి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఈ శిక్షణలో, సీఆర్పీలు (కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్) కూడా పాల్గొంటారు. వారు మహిళలకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తారు. ఈ విధంగా, డ్వాక్రా మహిళలు ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుని, తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకుంటారు.గ్రామాల్లో 'ఈ-నారీ'లను ఎంపిక చేస్తున్నారు. ప్రతి పది సంఘాలకు ఒక ఈ-నారీని నియమిస్తారు. 25 సంఘాలున్న గ్రామాల్లో ముగ్గురి వరకు, అంతకంటే ఎక్కువ ఉంటే మరో ఇద్దరిని సీఆర్పీలుగా ఎంపిక చేసే అవకాశం ఉంది. ఈ-నారీలు 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయసు కలిగి, 10వ తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యార్హత కలిగి ఉండాలి. ఎక్కువ చదువుకున్న వారికి ప్రాధాన్యత ఇస్తారు.

## ఏపీ లిక్కర్ కేసు సుప్రీం కోర్టులో నిందితులకు ఎదురుదెబ్బ



**న్యూఢిల్లీ, జనవరి21 :** ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో నిందితులకు సుప్రీంకోర్టులో గట్టి షాక్ తగిలింది. ట్రయల్ కోర్టు మంజూరు చేసిన డీఫాల్ట్ బెయిల్‌ను రద్దుచేస్తూ.. హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సుప్రీం న్యాయస్థానం సమర్థించింది. నిందితులు దాఖలు చేసిన పిటిషన్?ను కొట్టివేస్తూ, రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని స్పష్టం చేసింది.సుప్రీంకోర్టు ఆదేశాలివే.ఈ కేసు నేడు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చింది. నిందితులు కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్ప హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు ఇచ్చిన తీర్పులో తాము జోక్యం చేసుకోలేమని ఈ మేరకు ధర్మాసనం స్పష్టం చేసింది. నిందితులు తమకు బెయిల్ కావాలంటే సంబంధిత ట్రయల్ కోర్టులోనే రెగ్యులర్ బెయిల్ పిటిషన్ వేసుకోవాలని ఆదేశించింది.మధ్యంతర రక్షణ పొడిగింపుఅయితే.. ఈ కేసులో నిందితులకు తక్షణమే అరెస్ట్ ముప్పు లేకుండా కొంత ఉపశమనం కలిగించింది సుప్రీం కోర్టు. గతంలో (నవంబర్ 26న) సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర రక్షణ ఉత్తర్వులు ప్రస్తుతం కొనసాగుతాయని తెలిపింది. ఒకవేళ ట్రయల్ కోర్టులో బెయిల్ రాకపోతే.. తిరిగి హైకోర్టును ఆశ్రయించేందుకు వీలుగా నిందితులకు నాలుగు వారాల పాటు మధ్యంతర రక్షణ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంటే వచ్చే నెలరోజుల వరకు వారికి అరెస్ట్ నుంచి రక్షణ ఉంటుంది.అసలు వివాదం ఏమిటి?ఏపీ లిక్కర్ కేసులో దర్యాప్తు సంస్థలు సకాలంలో ఛార్జ్?షీట్ దాఖలు చేయలేదని పేర్కొంటూ ట్రయల్ కోర్టు నిందితులకు 'డీఫాల్ట్ బెయిల్' మంజూరు చేసింది. అయితే.. దీనిపై ఏపీ ప్రభుత్వం(సిట్) హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని హైకోర్టు ఆ డీఫాల్ట్ బెయిల్?ను రద్దు చేసింది. నిందితులు దీనిని సవాల్ చేసినప్పటికీ.. సుప్రీంకోర్టు, హైకోర్టు నిర్ణయమే సరైనదని అభిప్రాయపడింది.

## టీడీపీ నేత బంగారయ్య హత్య కేసును ఛేదించిన పోలీసులు వైసీపీ నేతల అరెస్ట్



**కాకినాడ, జనవరి21 :** కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామంలో జరిగిన తెలుగుదేశం పార్టీ నేత బంగా రయ్య హత్య కేసులో ఏపీ పోలీసులు వేగంగా స్పందించారు. రాజకీయ కక్షల నేపథ్యంలో జరిగిన ఈ దారుణ హత్యకు సంబంధించి 12 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.హత్యకు కారణా లివే.పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ హత్యకు పాత కక్షలే ప్రధాన కారణమని వెల్లడించారు. ఈ నెల 16న రాత్రి నిందితులు ముందస్తు పథకం ప్రకారం మాటువేసి కత్తులు, రాడ్లతో టీడీపీ నేతలపై దాడికి తెగబడ్డారని తెలిపారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బంగారయ్య.. ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చారు.నిందితుల వివరాలివే.అరెస్ట్ అయిన 12 మంది నిందితులు అధికారికంగా వైసీపీకి చెందిన నేతలుగా గుర్తించారు. ప్రధాన నిందితుడైన కోటనందూరు మండలం వైసీపీ మండల అధ్యక్షుడు చింతకాయల చినబాబు ఈ హత్యలో ప్రధాన సూత్రధారిగా ఉన్నారని పోలీసులు నిర్ధారించారు. మిగిలిన 11 మంది కూడా స్థానిక వైసీపీ కార్యకర్తలు, నాయకులని పోలీసులు తెలిపారు.తుని వీధుల్లో నడిపించుకుంటూ. సాధారణంగా నిందితులను వాహనాల్లో తరలించే పోలీసులు.. ఈ కేసులో మాత్రం భిన్నంగా వ్యవహరించారు. నిందితులందరినీ తుని పట్టణంలోని ప్రధాన రహదారిపై పోలీసులు నడిపించారు. ప్రజలందరూ చూస్తుండగా నిందితులను రోడ్డుపై నడిపించుకుంటూ తీసుకెళ్లడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. నేరగాళ్లలో భయం పుట్టించేందుకే పోలీ సులు ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది.రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ.టీడీపీ నేత బంగారయ్య హత్యతో అల్లిపూడి గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిందితులు వైసీపీకి చెందిన కీలక నేతలు కావడంతో రాజకీయం గానూ ఈ కేసు ప్రాధాన్యం సంతరించుకుంది. పోలీసులు.. ఆ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.కోర్టుకు నిందితులు.అరెస్ట్ చేసిన 12 మంది నిందితులను కోర్టులో హాజరుపరిచి, రిమాండ్?కు తరలించనున్నారు. హత్యకు వాడిన ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇంకా ఎవరి ప్రమేయమైనా ఉందా అనే కోణంలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. రాజకీయ కక్షలు నిండు ప్రాణాలను బలితీసుకోవడం పట్ల సామాన్య ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబ సభ్యులు, టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు.

## ఏపీ లిక్కర్ కేసులో నిందితులకు సిట్ కస్టడీ



**విజయవాడ, జనవరి21 :** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసు విచారణలో సిట్ అధికారులు వేగం పెంచారు. రిమాండ్ ఖైదీలుగా ఉన్న నిందితులను విచారించడం ద్వారా ఈ కుంభకోణంలో ఎవరెవరి హస్తం ఉంది? నిధుల మళ్లింపు ఎలా జరిగింది.? అనే కోణంలో సిట్ అధికారులు ఆధారాలు సేకరిస్తున్నారు.నిందితుల కస్టడీ వివరాలివే.. విజయవాడ కోర్టు ఆదేశాల మేరకు ఇద్దరు ప్రధాన నిందితులను సిట్ అధికారులు విచారిస్తున్నారు.రోనక్ కుమార్: రోనక్ కుమాంను మూడు రోజుల పాటు సిట్ కస్టడీకి కోర్టు అనుమతించింది. రోనక్ కుమార్‌ను సిట్ కార్యాలయానికి తరలించి, ప్రత్యేక బృందాలు విచారణ జరుపుతున్నాయి. మద్యం సరఫరా, లైసెన్సుల మంజూరులో జరిగిన అవకతవకలపై ఆయనను ప్రశ్నించే అవకాశం ఉంది.అనిల్ చోక్రా: అనిల్ చోక్రాను ఒక రోజు పాటు విచారించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే.. భద్రతా కారణాల దృష్ట్యా అనిల్ చోక్రాను విజయవాడ జిల్లా జైల్లోనే విచారించాలని నిర్ణయించారు.తాజా సమాచారం ప్రకారం.. సిట్ అధికారులు ఇప్పటికే విజయవాడ జిల్లా జైలుకు చేరుకుని అనిల్ చోక్రాను విచారిస్తున్నారు. ఈ విచారణలో పలు కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. లిక్కర్ పాలసీలో జరిగిన లోపాలు, ఇతర నిందితులతో ఉన్న సంబంధాల గురించి సిట్ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. మరోవైపు.. గుంటూరు జైల్లో ఉన్న మరికొంత మంది రిమాండ్ ఖైదీల గురించి కూడా సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.కేసు నేపథ్యమిదే.జగన్ హయాంలో మద్యం అమ్మకాలు, కంపెనీలకు చెల్లింపులు, డిజిటల్ పేమెంట్లకు సంబంధించిన లావాదేవీల్లో భారీ అక్రమాలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. నాణ్యత లేని మద్యం సరఫరా చేసిన కంపెనీలకు ఏ ప్రాతిపదికన అనుమతులు ఇచ్చారు? అనే విషయంపై సిట్ అధికారులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. మద్యం దుకాణాల్లో కేవలం నగదు రూపంలోనే లావాదేవీలు జరగడం వెనుక ఉన్న వ్యూహం ఏమిటి? అని నిందితులను నిలదీస్తున్నారు. మద్యం వ్యాపారంలో రాజకీయ నాయకులు, ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం ఎంతవరకు ఉంది? అని ప్రశ్నిస్తున్నారు. నిందితులు ఇచ్చే సమాచారం ఆధారంగా.. మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా కీలక రాజకీయ నాయకులకు ఈ కేసుతో ఉన్న లింకులను ఛేదించేందుకు.. పక్కా ప్రణాళికతో సిట్ ముందడుగు వేస్తున్నట్టు సమాచారం. లిక్కర్ కేసులో సిట్ కస్టడీ విచారణ పూర్తి కాగానే.. సేకరించిన ఆధారాలను కోర్టుకు సమర్పించనున్నారు. ఈ స్కామ్ వల్ల రాష్ట్ర ఖజానాకు ఎంత నష్టం చేకూరింది? అనే దానిపై త్వరలోనే స్పష్టత రానుంది.

## గ్రీన్ అమ్మోనియా కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టండి



**అమరావతి, జనవరి 21:**దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో వివిధ దేశాలకు చెందిన వ్యాపార వేత్తలు, సీఈఓలతో భేటీ అవుతూ ఏపీ మంత్రి నారా లోకేశ్ బిజీ బిజీగా గడుపుతున్నారు. తాజా గా.. జపాన్‌కు చెందిన ప్రముఖ రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ జెరా గ్లోబల్ సీఈవో అండ్ ఛైర్మన్ యుకియో కానితో మంత్రి లోకేశ్ దావోస్‌లో భేటీ అయ్యారు. ఏపీలోని గ్రీన్ అమ్మోనియా తయారీ కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు లోకేశ్.జపాన్, ఇతర ఆసియా మార్కెట్లకు లో-కార్బన్ అమ్మోనియాను సరఫరా చేయడానికి మూలపేట, కృష్ణపట్నం, కాకినాడ పోర్టుల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉపయోగించుకుని సమీపంలోని గ్రీన్ అమ్మోని యా ఉత్పత్తి కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని వారికి విజ్ఞప్తి చేశారు లోకేశ్. పారిశ్రామిక వినియోగదారులకు దృఢమైన క్లీన్ ఎనర్జీ సరఫరా చేయడానికి రాయలసీమలో సౌర-పవన హైబ్రిడ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని వెల్లడించారు. జపాన్ భవిష్యత్తు క్లీన్ ఇంధన దిగుమతులకు మద్దతు ఇవ్వడానికి భారత్‌లో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వాల్యూ చైన్లను ఏర్పాటు చేయాలని జెరా సంస్థ నిర్ణయించుకుంది. రెన్యూ ఎనర్జీ గ్లోబల్‌తో భాగస్వామ్యం ద్వారా యుటిలిటీ-స్కేల్ పునరుత్పాదక శక్తి తయారీలో భాగస్వామ్యం వహిస్తున్నట్లు జెరా సీఈవో యుకియో వెల్లడించారు. పునరుత్పాదక శక్తితో పాటు ఎల్ఎన్‌జీ ఆధారిత విద్యుత్ పరివర్తన, గ్రిడ్-బ్యాలెన్సింగ్ పరిష్కారాలపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు.

## వైఎస్ జగన్ సంచలన నిర్ణయం పాదయాత్ర అప్పుడే.



**అమరావతి, జనవరి 21:**వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. మరోసారి పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించారు. ఏలూరు నియోజకవర్గం వైసీపీ నేతలతో సమావేశం సందర్భంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రపై కీలక ప్రకటన చేశారు. ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర మొదలుపెడతానని వైఎస్ జగన్ ప్రకటించారు. ఏడాదిన్నర కాలం ప్రజల్లోనే ఉంటానన్నారు. ఇక నుంచి ప్రతి శనివారం రోజున ఒక్కో నియోజకవర్గం నేతలతో భేటీ అవుతానని వైఎస్ జగన్ వెల్లడించారు. ఏలూరు నియోజకవర్గం నుంచే ఈ కార్యక్రమం మొదలుపెడుతున్నామన్నారు.వచ్చే నెల లేదా మార్చిలో ఏపీ ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతోందన్న వైఎస్ జగన్ .. కూటమి ప్రభుత్వానికి మిగిలింది మరో రెండు బడ్జెట్లు మాత్రమేనన్నారు. కూటమి పాలనలో రెడ్ బుక్ రాజ్యాంగంతో ఏమైనా చేయవచ్చనే అహంకారంతో ఉన్నారన్న వైఎస్ జగన్.. రాష్ట్రంలో ఎక్కడా పోలీస్ వ్యవస్థ కనిపించడం లేదని ఆరోపించారు. ఆరోగ్య శ్రీని కనుమరుగు చేశారని..ఏలూరు నియోజకవర్గం నుంచే ఈ కార్యక్రమం మొదలుపెడుతున్నామన్నారు.వచ్చే నెల లేదా మార్చిలో ఏపీ ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతోందన్న వైఎస్ జగన్ .. కూటమి ప్రభుత్వానికి మిగిలింది మరో రెండు బడ్జెట్లు మాత్రమేనన్నారు. 108,104 వ్యవస్థలను నిర్వీర్యం చేశారన్నారు. కూటమి పాలనలో వ్యవసాయ రంగం నాశనమైందని ఆరోపించారు. ప్రభుత్వంపై ప్రజలలో వ్యతిరేకత పెరిగిందన్న వైఎస్ జగన్.. చంద్రబాబు మోసాలను ప్రజలు గుర్తించారని అన్నారు.మరోవైపు 2017లోనూ వైఎస్ జగన్ పాదయాత్ర చేపట్టారు. 2017లో ప్రజా సంకల్పయాత్రను ప్రారంభించిన జగన్.. 13 జిల్లాల మీదుగా 3648 కిలోమీటర్ల మేరకు పాదయాత్ర సాగించారు. ప్రజలతో మమేకమవుతూ, వారి కష్టాలను వింటూ సుదీర్ఘ పాదయాత్ర సాగించారు వైఎస్ జగన్. అనంతరం 2019లో జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం సాధించింది. ఏకంగా151 సీట్లలో విజయం సాధించి అధికార పగ్గాలు చేపట్టింది.అయితే 2024 ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైసీపీని మళ్లీ నిలబెట్టాలంటే.. పాదయాత్రే మార్గమని వైఎస్ జగన్ ఆలోచిస్తున్నారు. ఈ క్రమంలోనే ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర ప్రారంభించి ఎన్నికల సమయానికి పూర్తి చేసేలా ప్రణాళికలు రచిస్తున్నారు.

## ఆ నిర్మాత నేను హీరో అంటే సినిమా చేయనని వెళ్లిపోయాడు.




జబర్దస్త్ కమెడియన్ ధనరాజ్ తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. బుల్లితెరపై, వెండితెరపై నటుడిగా, హాస్యనటుడిగా తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. సినీరంగంలో నిలబడడానికి ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న ధనరాజ్, నిర్మాతగా ఎంట్రీ ఇవ్వడానికి గల కారణాలను ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తాను హీరోగా చేయాలనే కోరికతో ఉన్న సమయంలో దర్శకుడు అచ్యుత్ తనకు అనుకూలంగా ఒక కథను సిద్ధం చేశారని తెలిపారు. ఈ కథ కోసం పెద్ద హీరోలు అడిగినా అచ్యుత్ ధనరాజ్?తోనే చేయాలని పట్టుబట్టారని, అయితే నిర్మాత దీనికి అంగీకరించలేదని చెప్పారు. అచ్యుత్ పట్టుదల నచ్చి, ఆయన కోసం నిర్మాతగా మారాలని నిర్ణయించుకున్నానని.. ముందుగా 50 లక్షల బడ్జెట్?లో "ధనలక్ష్మి తలుపు తడితే" అనే పేరుతో సినిమా ప్రారంభమైందని తెలిపారు. మొదటిసారి నిర్మిస్తున్న సినిమా గ్రాండ్?గా ఉండాలనే ఉద్దేశంతో స్నేహితులైన ప్రతాప్, ప్రసాద్?లను భాగస్వాములను చేసుకుని బడ్జెట్ పెరిగిందని ధనరాజ్ పేర్కొన్నారు.బుల్లితెర నుండి సినిమాల్లోకి వచ్చిన నటులు రాంప్రసాద్, గెటప్ శ్రీను, సుడిగాలి సుధీర్, ఆది వంటి వారు విజయవంతంగా రాణిస్తున్నారని ధనరాజ్ అన్నారు. ఒక సినిమా విజయవంతమైతే, అందులో ఒక్క సీన్ చేసిన నటుడికి కూడా మంచి పేరు వస్తుందని, సినిమా పరాజయం పాలైతే ఎన్ని సీన్లు చేసినా ప్రయోజనం ఉండదని ఆయన స్పష్టం చేశారు. తనకు హీరోగా ఏదైతే ఆశ ఉందో, ఆ ఆశ అప్పటికే "ఏకే రావు పీకే రావు" వంటి రెండు మూడు చిన్న సినిమాలు చేయడంతో బలంగా మారిందని ఆయన చెప్పారు. దర్శకుడు అచ్యుత్ తనకు ఒక కథను సిద్ధం చేశారని, ఆ కథ కోసం చాలా సినిమాలు వదిలేసి, మరెవరితోనూ చేయనని పట్టుబట్టారని ధనరాజ్ గుర్తుచేసుకున్నారు. పెద్ద పెద్ద హీరోలు కూడా అడిగినా, అచ్యుత్ ధనరాజ్?తోనే ఆ సినిమా చేయాలని దృఢంగా నిలబడ్డారు. అయితే, ఒక నిర్మాత ధనరాజ్?తో సినిమా చేయనని ఓపెనింగ్ చేసేసి కూడా అంగీకరించలేదని తెలిపారు. అయినప్పటికీ, అచ్యుత్ వెనక్కి తగ్గకుండా తిరుగుతూనే ఉండడం, ఆయనలోని పట్టుదల, ప్యాషన్ తనకు నచ్చాయని అన్నారు.తన వల్ల అచ్యుత్ ఇంతగా రిజెక్ట్ చేయబడి, ఇంత కృషి చేస్తున్నందుకు తాను కూడా ఏదైనా చేయాలనుకున్నానని ధనరాజ్ చెప్పారు. ఆ సినిమా పెద్ద బడ్జెట్ అవుతుందని, తమ దగ్గర అంత డబ్బు లేదని భావించి, అచ్యుత్?తో చిన్న సినిమా చేద్దామని నిర్ణయించుకున్నారు. అప్పుడు అచ్యుత్ "ధనలక్ష్మి తలుపు తడితే" అనే 50 లక్షల బడ్జెట్ సినిమా కథను చెప్పారని తెలిపారు. అయితే, మొదటిసారి నిర్మాతగా చేస్తున్న సినిమా కొంచెం గ్రాండ్?గా ఉండాలనే ఉద్దేశంతో, ధనరాజ్ తన స్నేహితులైన ప్రతాప్, ప్రసాద్?లను భాగస్వాములను చేసుకున్నారు. ఈ క్రమంలో బడ్జెట్ పెరిగిందని, అలా ఆ సినిమా చేయడానికి శ్రీకారం చుట్టానని వివరించారు. సినిమా సక్సెస్ అయితే, అందులో ఒక్క సీన్ చేసిన వ్యక్తికి కూడా మంచి పేరు వస్తుందని, సినిమా ఆడకపోతే ఎన్ని సీన్లు చేసినా ప్రయోజనం ఉండదని ధనరాజ్ స్పష్టం చేశారు. సక్సెస్ అనేది తమ చేతుల్లో లేదని, ఫ్లాప్?ల ప్రభావం నటుడిపై పడుతుందని అన్నారు.

# తగ్గేదేలేదు స్టార్ హీరోల మధ్య టఫ్ ఫైట్ రికార్డ్స్ సెట్ చేస్తున్నట్లేనా





యంగ్ హీరోల మధ్యే కాదు సీనియర్ హీరోల మధ్య కూడా టఫ్? ఫైట్ నడుస్తోంది. కథల ఎంపిక, కలెక్షన్? రికార్డుల విషయంలో సీనియర్ స్టార్స్ మధ్య గట్టి పోటి కనిపిస్తోంది. మార్కెట్ లెక్కలు మారిపోవటంతో టాలీవుడ్ సీనియర్స్, కొత్త హైట్స్ రీచ్ అయ్యేందుకు అన్ని రకాలుగా కష్టపడుతున్నారు.టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోస్ సత్తా చాటుతున్నారు. కుర్రహీరోలకు పోటీనిస్తూ.. నటనపరంగా, గ్లామర్ పరంగా తక్కువేమి కాదంటూ, తమ సత్తా చాటుతున్నారు. ఏకంగ వంద కోట్లో చేరిపోయి, రికార్డ్స్ బ్రేక్ చేస్తున్నారు.టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోస్ సత్తా చాటుతున్నారు. కుర్రహీరోలకు పోటీనిస్తూ.. నటనపరంగా, గ్లామర్ పరంగా తక్కువేమి కాదంటూ, తమ సత్తా చాటుతున్నారు. ఏకంగ వంద కోట్లో చేరిపోయి, రికార్డ్స్ బ్రేక్ చేస్తున్నారు.సంక్రాంతి బరిలో మన శంకరవరప్రసాద్‌గారు సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న చిరు, ఆ సినిమాతో మరో రేర్? రికార్డ్ సెట్ చేశారు. రిలీజ్ అయిన ఫస్ట్ వీక్‌లోనే 200 కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన మన శంకరవరప్రసాద్?గారు చిరు కెరీర్?లో వంద కోట్ల మార్క్‌ను క్రాస్ చేసిన నాలుగో సినిమాగా నిలిచింది.సంక్రాంతి బరిలో మన శంకరవరప్రసాద్‌గారు సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న చిరు, ఆ సినిమాతో మరో రేర్? రికార్డ్ సెట్ చేశారు. రిలీజ్ అయిన ఫస్ట్ వీక్‌లోనే 200 కోట్ల క్లబ్?లోకి ఎంట్రీ ఇచ్చిన మన శంకరవరప్రసాద్?గారు చిరు కెరీర్‌లో వంద కోట్ల మార్క్?ను క్రాస్ చేసిన నాలుగో సినిమాగా నిలిచింది.మరో సీనియర్ స్టార్ బాలకృష్ణ కూడా ఇదే రేంజ్?లో జోరు చూపిస్తున్నారు. వరుస విజయాలతో సూపర్ ఫామ్‌లో బాలయ్య, అఖండ 2తో నిరాశపరిచినా... ఆ సినిమాను కూడా వంద కోట్ల మార్క్ దాటించటంలో సక్సెస్ అయ్యారు. దీంతో ఈ క్లబ్‌లో ఐదు సినిమాలతో టాప్? ప్లేస్?లో ఉన్నారు బాలకృష్ణ.మరో సీనియర్ స్టార్ బాలకృష్ణ కూడా ఇదే రేంజ్?లో జోరు చూపిస్తున్నారు. వరుస విజయాలతో సూపర్ ఫామ్‌లో బాలయ్య, అఖండ 2తో నిరాశపరిచినా... ఆ సినిమాను కూడా వంద కోట్ల మార్క్ దాటించటంలో సక్సెస్ అయ్యారు. దీంతో ఈ క్లబ్‌లో ఐదు సినిమాలతో టాప్? ప్లేస్?లో ఉన్నారు బాలకృష్ణ.విక్టరీ స్టార్ వెంకటేష్ కూడా వంద కోట్ల క్లబ్‌లో ప్లేస్ సంపాదించారు. ఎఫ్? 2, సంక్రాంతి వస్తున్నాం సినిమాలతో హండ్రెడ్ క్రోర్ మార్క్‌ను క్రాస్ చేసిన వెంకీ, మన శంకర వరప్రసాద్?గారు మూవీలో చేసిన గెస్ట్ రోల్‌తో హ్యాట్రిక్ కొట్టారు.విక్టరీ స్టార్ వెంకటేష్ కూడా వంద కోట్ల క్లబ్‌లో ప్లేస్ సంపాదించారు. ఎఫ్ 2, సంక్రాంతి వస్తున్నాం సినిమాలతో హండ్రెడ్ క్రోర్ మార్క్‌ను క్రాస్ చేసిన వెంకీ, మన శంకర వరప్రసాద్‌గారు మూవీలో చేసిన గెస్ట్ రోల్‌తో హ్యాట్రిక్ కొట్టారు .ఈ విషయంలో కింగ్ నాగార్జున మాత్రం కాస్త వెనకబడ్డారు. కుబేర, బ్రహ్మాస్త్ర లాంటి సినిమాలతో టాప్ గ్రాసర్స్ లిస్ట్‌లో ప్లేస్ దక్కించుకున్నా... సోలోగా వంద కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ ఇవ్వలేకపోయారు. అందుకే అప్ కమింగ్ సినిమాలతో ఆ కల నెరవేర్చుకోవాలనుకుంటున్నారు నాగ్.ఈ విషయంలో కింగ్ నాగార్జున మాత్రం కాస్త వెనకబడ్డారు. కుబేర, బ్రహ్మాస్త్ర లాంటి సినిమాలతో టాప్? గ్రాసర్స్ లిస్ట్‌లో ప్లేస్ దక్కించుకున్నా... సోలోగా వంద కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ ఇవ్వలేకపోయారు. అందుకే అప్? కమింగ్ సినిమాలతో ఆ కల నెరవేర్చుకోవాలనుకుంటున్నారు నాగ్?.

# ప్రేమలో పడ్డారా పెళ్లి వార్తలపై క్లారిటీ ఇచ్చిన మృణాల్!



కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత ప్రేమలో పడ్డారన్న వార్తలు సౌత్ సర్కిల్స్‌లో వైరల్ అవుతున్నాయి. బెంగళూరుకు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్? సిద్ధాంత్?తో ఆమె డేటింగ్ చేస్తున్నారన్న వార్తలు వైరల్ అవుతున్నాయి. వీరిద్దరు కలిసున్న ఫోటోలు కూడా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత ప్రేమలో పడ్డారన్న వార్తలు సౌత్? సర్కిల్స్?లో వైరల్ అవుతున్నాయి. బెంగళూరుకు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్? సిద్ధాంత్?తో ఆమె డేటింగ్ చేస్తున్నారన్న వార్తలు వైరల్ అవుతున్నాయి. వీరిద్దరు కలిసున్న ఫోటోలు కూడా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత ప్రేమలో పడ్డారన్న వార్తలు సౌత్? సర్కిల్స్?లో వైరల్ అవుతున్నాయి. బెంగళూరుకు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ సిద్ధాంత్‌తో ఆమె డేటింగ్ చేస్తున్నారన్న వార్తలు వైరల్? అవుతున్నాయి. వీరిద్దరు కలిసున్న ఫోటోలు కూడా సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.మృణాల్ క్లారిటీ..పెళ్లి వార్తలపై మృణాల్ టీమ్ క్లారిటీ ఇచ్చింది. ప్రస్తుతం మృణాల్ దృష్టాంతా కెరీర్? మీదే ఉందని, ఆమె వరుస సినిమాలతో బిజీగా ఉన్నారని వెల్లడించింది. హిందీలో మూడు సినిమాలు చేస్తున్న మృణాల్?, తెలుగు డెకాయిట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఫిబ్రవరి, మార్చిలో వరుసగా మృణాల్ నటించిన సినిమాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.మృణాల్ క్లారిటీ..పెళ్లి వార్తలపై మృణాల్ టీమ్ క్లారిటీ ఇచ్చింది. ప్రస్తుతం మృణాల్ దృష్టాంతా కెరీర్? మీదే ఉందని, ఆమె వరుస సినిమాలతో బిజీగా ఉన్నారని వెల్లడించింది. హిందీలో మూడు సినిమాలు చేస్తున్న మృణాల్, తెలుగు డెకాయిట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఫిబ్రవరి, మార్చిలో వరుసగా మృణాల్ నటించిన సినిమాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.ఇంట్రస్టింగ్ విషయం :యుఫోరియా మూవీ ట్రైలర్ రిలీజ్ చేసిన దర్శకుడు గుణశేఖర్? ఇంట్రస్టింగ్ విషయాన్ని రివీల్ చేశారు. లీడ్ క్యారెక్టర్?లో నటించేందుకు సారా అర్జున్? అంగీకరిస్తేనే ఈ సినిమా చేద్దామని, లేదంటే ప్రాజెక్ట్ పక్కన పెట్టేదమని ముందే డిసైడ్ అయ్యామన్నారు. ఈ సినిమాతో 20 మంది కొత్త నటీనటులు పరిచయం అవుతున్నారు.ఇంట్రస్టింగ్ విషయం :యుఫోరియా మూవీ ట్రైలర్ రిలీజ్ చేసిన దర్శకుడు గుణశేఖర్? ఇంట్రస్టింగ్ విషయాన్ని రివీల్ చేశారు. లీడ్ క్యారెక్టర్‌లో నటించేందుకు సారా అర్జున్? అంగీకరిస్తేనే ఈ సినిమా చేద్దామని, లేదంటే ప్రాజెక్ట్ పక్కన పెట్టేదమని ముందే డిసైడ్ అయ్యామన్నారు. ఈ సినిమాతో 20 మంది కొత్త నటీనటులు పరిచయం అవుతున్నారు.వసూళ్ల పరంగా దూసుకుపోతున్న అనగనగా ఒక రాజు :సంక్రాంతి కానుకగా రిలీజ్ అయిన అనగనగా ఒకరాజు వసూళ్లు పరంగా దూసుకుపోతోంది. రిలీజ్ అయిన మూడు రోజుల్లోనే 60 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ సినిమా వంద కోట్ల మార్క్?ను క్రాస్ చేయటం పక్కా అంటున్నారు విశ్లేషకులు. నవీన్? పొలిశెట్టి, మీనాక్షి చౌదీరి జంటగా తెరకెక్కిన ఈ సినిమాకు మారి దర్శకత్వం వహించారు.వసూళ్ల పరంగా దూసుకుపోతున్న అనగనగా ఒక రాజు :సంక్రాంతి కానుకగా రిలీజ్ అయిన అనగనగా ఒకరాజు వసూళ్లు పరంగా దూసుకుపోతోంది. రిలీజ్ అయిన మూడు రోజుల్లోనే 60 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ సినిమా వంద కోట్ల మార్క్‌ను క్రాస్ చేయటం పక్కా అంటున్నారు విశ్లేషకులు. నవీన్? పొలిశెట్టి, మీనాక్షి చౌదీరి జంటగా తెరకెక్కిన ఈ సినిమాకు మారి దర్శకత్వం వహించారు.ప్రదీప్ రంగనాథన్ : కోలీవుడ్ యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్ మరోసారి మెగా ఫోన్ పట్టబోతున్నారు. శ్రీలీల, మీనాక్షి చౌదరి లీడ్ రోల్స్?లో ఓ సోషియో ఫాంటసీ మూవీ ప్లాన్ చేస్తున్నారు. ప్రజెంట్ డిస్కషన్ స్టేజ్‌లో ఉన్న ఈ సినిమాను ఏజీఎస్? ఎంటర్?టైన్మెంట్ సంస్థ నిర్మిస్తోంది. ప్రదీప్ హీరోగా నటించిన లవ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.ప్రదీప్ రంగనాథన్ : కోలీవుడ్ యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్ మరోసారి మెగా ఫోన్? పట్టబోతున్నారు. శ్రీలీల, మీనాక్షి చౌదరి లీడ్ రోల్స్‌లో ఓ సోషియో ఫాంటసీ మూవీ ప్లాన్ చేస్తున్నారు. ప్రజెంట్ డిస్కషన్ స్టేజ్‌లో ఉన్న ఈ ఏజీఎస్ ఎంటర్?టైన్మెంట్ సంస్థ నిర్మిస్తోంది. ప్రదీప్? హీరోగా నటించిన లవ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

## అప్పుడు చైల్డ్ ఆర్టిస్ట్ ఇప్పుడు క్రేజీ హీరోయిన్



చైల్డ్ ఆర్టిస్టులు ఇప్పుడు హీరోహీరోయిన్లుగా అలరిస్తున్న సంగతి తెలిసిందే. అప్పట్లో బాలనటీనటులుగా గుర్తింపు తెచ్చుకున్నవారిలో కొందరు చదువులపై దృష్టి పెట్టారు. మరికొందరు ఇండస్ట్రీలో సక్సెస్ అవుతున్నారు. తాజాగా అనికా సురేంద్రన్ షేర్ చేసిన ఫోటోస్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. చీరకట్టులో అందమైన ఫోటోషూట్స్ షేర్ చేసింది. బాలనటిగా చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన అనికా సురేంద్రన్, ప్రస్తుతం దక్షిణ భారత చిత్ర పరిశ్రమలో ప్రధాన కథానాయికగా తనదైన ముద్ర వేసింది. ఇప్పుడిప్పుడే హీరోయిన్ గా అలరిస్తుంది. అలాగే తెలుగు, తమిళంలో సరైన అవకాశం కోసం ఎదురుచూస్తుంది ఈ అమ్మడు. బాలనటిగా చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన అనికా సురేంద్రన్, ప్రస్తుతం దక్షిణ భారత చిత్ర పరిశ్రమలో ప్రధాన కథానాయికగా తనదైన ముద్ర వేసింది. ఇప్పుడిప్పుడే హీరోయిన్ గా అలరిస్తుంది. అలాగే తెలుగు, తమిళంలో సరైన అవకాశం కోసం ఎదురుచూస్తుంది ఈ అమ్మడు తమిళంలో అత్యధిక చిత్రాల్లో నటించింది. విశ్వాసం, ఎన్నై అరిందాల్ వంటి చిత్రాలతో ఎక్కువగా పాపులర్ అయ్యింది. ఈ రెండు సినిమాల్లో ఆమె అజిత్ కూతురిగా కనిపించింది. చిన్నవయసులోనే బాలనటిగా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. తమిళంలో అత్యధిక చిత్రాల్లో నటించింది. విశ్వాసం, ఎన్నై అరిందాల్ వంటి చిత్రాలతో ఎక్కువగా పాపులర్ అయ్యింది. ఈ రెండు సినిమాల్లో ఆమె అజిత్ కూతురిగా కనిపించింది. చిన్నవయసులోనే బాలనటిగా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ.ఆ తర్వాత కొన్నాళ్లపాటు సినిమాలకు దూరంగా ఉన్న ఈ అమ్మడు.. బుట్టబొమ్మ మూవీతో కథానాయికగా పరిచయమైంది. ఈ మూవీ ఆశించిన స్థాయిలో హిట్టు కాకపోయినా నటిగా ప్రశంసలు అందుకుంది అనికా. ఆ తర్వాత ఓ మై డార్లింగ్ చిత్రంతో నటిగా అరంగేట్రం చేసింది. ఆ తర్వాత కొన్నాళ్లపాటు సినిమాలకు దూరంగా ఉన్న ఈ అమ్మడు.. బుట్టబొమ్మ మూవీతో కథానాయికగా పరిచయమైంది. ఈ మూవీ ఆశించిన స్థాయిలో హిట్టు కాకపోయినా నటిగా ప్రశంసలు అందుకుంది అనికా. ఆ తర్వాత ఓ మై డార్లింగ్ చిత్రంతో నటిగా అరంగేట్రం చేసింది. ధనుష్ తెరకెక్కించిన నిలవుక్కు ఎన్ మేల్ ఎనాడి కోపం (తెలుగులో జాబిలమ్మ నీకు అంత కోపమా) సినిమాతో కథానాయికగా హిట్టు అందుకుంది. ఆ తర్వాత ఇందిరా చిత్రంలో కనిపించింది. అందం, అభినయంతో మెప్పించినప్పటికీ ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో అవకాశాలు రావడం లేదు.

# వరుస హిట్లతో దూసుకుపోతున్న అనిల్ రావిపూడి డ్రీమ్ ప్రాజెక్ట్ ఏంటో తెలుసా?



ఇటీవల 'మన శంకరవరప్రసాద్' సినిమాతో సంక్రాంతి బరిలో నిలిచి మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నస్టార్ డైరెక్టర్ అనిల్? రావిపూడి తాజాగా తన సినీ ప్రస్థానం గురించి ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు. తన కెరీర్ మొదట్లో ఎదురైన సవాళ్లు, అగ్ర హీరోలతో చేయాలనుకుంటున్న సినిమాలు, ముఖ్యంగా భవిష్యత్తులో తాను తీయబోయే డ్రీమ్ ప్రాజెక్టులపై అనిల్? చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరి అందరినీ నవ్వించే ఈ దర్శకుడి మనసులో ఉన్న ఆ భారీ పౌరాణిక చిత్రం ఏంటి? ఎన్టీఆర్‌తో సినిమా ఎందుకు ఆగిపోయింది?అనిల్ రావిపూడి ప్రస్థానంలో 'పటాస్' సినిమా ఒక మలుపు. ఆ సినిమానే తన అడ్రస్ అని ఆయన నా మీద నమ్మకంతో పటాస్ సినిమా తీయడానికి ముందుకు వచ్చారు. ఆయన ఆ రోజు ఆ నిర్ణయం తీసుకోకపోతే, ఈరోజు సుప్రీం, రాజా ది గ్రేట్, ఫ్2, సంక్రాంతికి వస్తున్నాం, మన శంకరవరప్రసాద్ లాంటి సినిమాలు ఉండేవి కావు" అని అల్ పేర్కొన్నారు. కళ్యాణ్ రామ్ చేసిన ఆ మేలుకు తాను జీవితాంతం రుణపడి ఉంటానని స్పష్టం చేశారు.యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తో సినిమా చేయాలనేది ప్రతి దర్శకుడి కోరిక. అనిల్ రావిపూడి కూడా ఒక సందర్భంలో ఎన్టీఆర్‌ను కలిసి ఒక అద్భుతమైన పాయింట్ చెప్పారట. "రాజా ది గ్రేట్ షూటింగ్ సమయంలో తారక్?ను కలిసి ఒక లైన్ చెప్పాను. అది ఆయనకు బాగా నచ్చి, పూర్తి కథ వింటానని గంటన్నర సమయం కేటాయించమన్నారు. కానీ అప్పుడు నాకు సమయం కుదరకపోవడంతో ఆ గొప్ప అవకాశం చేజారింది" అని అనిల్ ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో ఎన్టీఆర్ 'జై లవకుశ'కు ఓకే చెప్పడం జరిగిపోయింది. అయితే భవిష్యత్తులో మంచి కథతో వెళ్తే ఎన్టీఆర్?తో పనిచేసే అవకాశం కచ్చితంగా వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.బఫెట్ లాంటి కెరీర్.అందరి స్టార్ హీరోలతో సినిమాలు చేయాలనేది తన లక్ష్యమని అనిల్ రావిపూడి తెలిపారు. మహేష్ బాబు, ఎన్టీఆర్, రామ్ చరణ్, అల్లు అర్జున్ లాంటి అగ్ర హీరోలతో పనిచేయాలని ఉందని చెప్పారు. దీనిపై ఆయన ఒక ఆసక్తికరమైన పోలిక చెప్పారు. "బఫెట్?లో అన్ని రకాల వంటకాలు రుచి చూసినట్లు, నా కడుపు నిండే వరకు టాలీవుడ్ లోని అందరి హీరోలతో సినిమాలు చేయాలనుంది" అని సరదాగా చెప్పుకొచ్చారు. ఇప్పటికే మహేష్ బాబుతో 'సరిలేరు నీకెవ్వరు' వంటి బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న అనిల్, మిగిలిన హీరోల కోసం కథలు సిద్ధం చేస్తున్నారు

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794